# పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 148 | మంగళవారం 27-05-2025 | పేజీలు : 12 | వెల - 3




# నేటి నుంచే పసుపు పండుగ

**కడపలో మహా సంబరానికి సర్వం సిద్ధం**
**మూడ్రోజుల మహానాడు కోసం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు**
**మొదటి రోజు 23 వేల మంది ప్రతినిధులతో సభ**
**సంస్థాగత నిర్మాణం, భావి కార్యాచరణపై చర్చ**
**రేపు వివిధ తీర్మానాలపై సమాలోచనలు**
**ఏపీవి 14, తెలంగాణవి 5, ఉమ్మడి తీర్మానాలు 4**
**ఎల్లుండి 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ**
**కడప చేరుకున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్**
**ఇప్పటికే మంత్రులు, పలువురు నేతల మకాం**

కడప గడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే పసుపు పండుగకు సర్వం సిద్ధమైంది. కర్నూలు-కడప-చిత్తూరు జాతీయ రహదారిలోని రింగురోడ్డు వద్ద సువిశాలమైన 125 ఎకరాల్లో మంగళవారం నుంచి మూడ్రోజుల పాటు తెలుగుదేశం పార్టీ మహానాడు జరగనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. కడప నగరం ఫ్లెక్సీలు, బ్యానర్లతో పసుపుమయంగా మారింది. సోమవారం రాత్రి సీఎం చంద్రబాబు ప్రత్యేక విమానంలో చేరుకోగా.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ కుప్పం నుంచి రోడ్డు మార్గాన వచ్చారు. నాలుగు రోజులుగా మంత్రుల బృందం కడపలోనే మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. ఏడాది పాలనలో కూటమి సాధించిన విజయాలను చర్చించడంతోపాటు ప్రజాపాలనపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను మహానాడు వేదికగా చర్చించనున్నారు. కడపలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ వేడుక ద్వారా రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రకటించే అవకాశముంది. లోకేశ్ యువగళం పాదయాత్ర సమయంలో ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్‌ను సవివరంగా చర్చించనున్నారు. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదు కార్యక్రమంతో మహానాడు ప్రారంభమవుతుంది. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో ఇది మొదలవుతుంది. ఉదయం 10.30కు ఎగ్జిబిషన్ ప్రారంభిస్తారు. 10.30-10.45 వరకు రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. 10.45 నుంచి 11 గంటల వరకు పార్టీ అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఇతర ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి పార్టీ జెండా ఆవిష్కరిస్తారు.



# వేలానికి వేళాయె!

**రాజీవ్ స్వగృహ పరిధిలోని ప్లాట్లు, ఫ్లాట్లు అమ్మకానికి సిద్ధం**
**రూ.3,538కోట్లు వస్తాయని అంచనా**
**సర్కారు ఆమోదం తర్వాత వేలం**
**తొలి దశలో 11ప్రాంతాల్లో విక్రయాలు**

రాజీవ్ స్వగృహకు చెందిన పలు ఆస్తుల వేలానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న టవర్లకు సంబంధించిన వివరాలతోపాటు ఎంత ఆదాయం వస్తుందన్న అంశంపై అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. వేలం ధర ఎంత నిర?యించాలన్న అంశంపై గతంలోనే జిల్లాలు, మునిసిపాలిటీలు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏల వారీగా కమిటీలను నియమించారు.

ఆయా కమిటీలు ఇచ్చిన ధరల వివరాలను తాజా నివేదికలో పొందుపర్చారు. ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్న నివేదికకు ఆమోదం లభించగానే వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ప్రకారం రాజీవ్ స్వగృహ కింద ఉన్న ఆస్తులను వేలం వేస్తే రూ.3,538కోట్లు ఆదాయం వస్తుందని అధికారులు వెల్లడించారు. ఆయా ఆస్తులను దశల వారీగా వేలం వేయాలని ప్రతిపాదించారు. మొదటి విడతలో మేడ్చల్, ఖమ్మంతోపాటు ఇతర జిల్లాల్లోని 11 ఆస్తులను వేలం వేయడం ద్వారా రూ.850-950కోట్ల వరకు ఆదాయం రావొచ్చని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో పోచారం, బండ్లగూడ టవర్లలోని కొన్ని ఫ్లాట్లు, రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న భూములను అమ్మగా.. రూ.2వేల కోట్ల వరకు ఆదాయం వచ్చింది.

మిగిలిన వాటిని ఇప్పుడు వేలం వేసేందుకు రంగం సిద్ధం చేసిన అధికారులు.. అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని బండ్లగూడ (సహభావన టౌన్‌షిప)లో 159 ఫ్లాట్లు, పోచారం (సదాపేన)లో 601 ఫ్లాట్లు ఉన్నాయని, వీటిని వేలం వేయడం ద్వారా రూ.128.43కోట్లు వస్తాయని పేర్కొన్నారు. ఇదే జిల్లా పరిధిలోని గాజులరామారంలో 5 టవర్లు, పోచారంలో 6, జవహర్‌నగర్‌లో 17, ఖమ్మం జిల్లాలో 8 టవర్లు అసంపూర్తిగా ఉన్నాయని, వీటిని వేలం వేస్తే రూ.725.23కోట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.



# జమిలితో దేశ ప్రగతి

**ఇది భారత జీడీపీకి ఊతమిచ్చే విధానం**
**'ఒకే దేశం-ఒకే ఎన్నిక'ను కరుణ కోరుకున్నారు**
**ఆయన నిర్ణయాన్ని స్టాలిన్ వ్యతిరేకిస్తే ఎలా?**
**జమిలిపై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం**
**అవసరమైతే తమిళనాట ఎన్నికల ప్రచారం**
**ఈసారి ఇక్కడ ఎన్‌డీఏ కూటమిదే విజయం**
**చెన్నైలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

# పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ గుప్తా

**యూపీఎస్‌సీ సిఫారసు.. ప్రభుత్వ ఉత్తర్వులు.. 28న బాధ్యతలు**
**రెండేళ్లపాటు సేవలు**
**పదేళ్ల తర్వాత పూర్తిస్థాయి డీజీపీ**



ప్రస్తుతం ఏపీ ఇన్‌చార్జి డీజీపీగా ఉన్న హరీశ్ కుమార్ గుప్తా పూర్తిస్థాయి డీజీపీగా నియమితులయ్యారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్‌సీ) సిఫారసు మేరకు ఆయనను డీజీపీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆయన రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. 2014 జూలైలో జేవీ రాముడు నియామకం తర్వాత ఏపీలో యూపీఎస్‌సీ ద్వారా నియమితులైన పూర్తిస్థాయి డీజీపీ.. హరీశ్ కుమార్ గుప్తా

# తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం



# లోకేశ్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి...!

తెలుగుదేశం పార్టీలో యువనేత నారా లోకేశ్ కు మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించాలనే చర్చ జోరందుకుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ ను నియమించాలనే డిమాండ్ పార్టీ శ్రేణుల నుంచి బలంగా వినిపిస్తోంది. త్వరలో జరగనున్న మహానాడు వేదికగా ఈ అంశాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లేందుకు పలువురు నేతలు సిద్ధమవుతున్నారు.ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఈ విషయంపై మాట్లాడుతూ, కోట్లాదిమంది క్రియాశీల సభ్యులు, కార్యకర్తలు నారా లోకేశ్ ను పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చూడాలని మనసూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. "కార్యకర్తల హ ృదయాల్లోంచి వస్తున్న ఈ ఆకాంక్షను మహానాడులో మా అధినేత చంద్రబాబు గారి ద ృష్టికి కచ్చితంగా తీసుకెళతాం. పార్టీని మరో 40 సంవత్సరాల పాటు యువశక్తితో నింపి, 'విజన్ 2047' లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. లోకేశ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై, నూటికి నూరు శాతం సీట్లు సాధించే దిశగా ఎన్డీయే కూటమి ముందుకు సాగుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. యువశక్తితో పార్టీకి కొత్త ఊపు తీసుకురావాలన్నదే అందరి లక్ష్యమని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.మరోవైపు, టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి కూడా ఇదే అంశంపై స్పందించారు. లోకేశ్ కు ఏ పదవి ఇవ్వాలనేది పూర్తిగా కార్యకర్తల నిర?యంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. "మా పార్టీలో పైనుంచి రుద్దే సంస్క ృతి లేదు. కార్యకర్తలు ఏది కోరుకుంటే అదే జరుగుతుంది. లోకేశ్ ని కీలక పదవిలో చూడాలని కార్యకర్తలు భావిస్తే, అదే జరుగుతుంది. దీనికోసం వేచి చూడాలి, తొందరపడాల్సిన అవసరం లేదు" అని ఆనం వివరించారు.అధికారంలోకి వచ్చిన తర్వాత జరగబోయే తొలి మహానాడు చాలా ప్రత్యేకంగా, ఒక చరిత్ర స ృష్టించేలా ఉంటుందని ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. "తెలుగుదేశం పార్టీ మహానాడు ఎలా నిర్వహిస్తుందో ఇతర రాజకీయ పార్టీలు చూసి నేర్చుకోవాలి. ఇది ఒక కేస్ స్టడీ లాంటిది. ఒక క్రమశిక్షణ, ఒక ఆర్గనైజేషన్, ఒక విజన్ ఎలా ఉండాలో చంద్రబాబు చేసి చూపిస్తారు. ఈసారి మహానాడులో కార్యకర్తల ఉత్సాహం రెట్టింపు స్థాయిలో ఉంటుంది" అని ఆయన అన్నారు. వైసీపీ గురించి మాట్లాడుతూ, "అది చచ్చిన పాము, దాని గురించి ఇప్పుడు మాట్లాడటం అనవసరం. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు.

# నేటి నుంచే పసుపు పండుగ

జ్యోతిప్రజ్వలన, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి, తెలుగు తల్లి గీతాలాపన జరుగుతాయి. 11.10 నుంచి 11.20 వరకు మరణించిన కార్యకర్తలకు సంతాపం.. 11.20 నుంచి 11.30 వరకు జాతీయ ప్రధాన కార్యదర్శి నివేదిక, 11.30 నుంచి 11.45 వరకు రాష్ట్ర అధ్యక్షుడి ప్రసంగం ఉంటాయి. 23 వేల మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మాణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కేడర్‌కు నేతలు దిశానిర్దేశం చేయనున్నారు. రెండో రోజు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చిస్తారు. మాజీ మంత్రి యనమల కన్వీనర్‌గా ఉన్న మహానాడు తీర్మానాల కమిటీ కసరత్తు పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 14 తీర్మానాలు ప్రతిపాదిస్తారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి సంబంధించి ఐదు తీర్మానాలపైన, ఉమ్మడిగా నాలుగు తీర్మానాలపైన చర్చించి ఆమోదిస్తారు. అవసరాన్ని బట్టి తీర్మానాల సంఖ్య పెరిగే అవకాశముందని టీడీపీ వర్గాలు తెలిపాయి. చివరి రోజు గురువారం 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

**గతానికి భిన్నంగా కడపలో..** కడపలో నిర్వహించే మహానాడును టీడీపీ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాజీ సీఎం జగన్ జిల్లా కావడం, సీమలో గతంలో ఎన్నడూ లేని విధంగా 45 అసెంబ్లీ స్థానాలను కూటమి గెలుచుకోవడం, అన్నిటినీ మించి ఉమ్మడి కడప జిల్లాలో ఏడు స్థానాల్లో టీడీపీ కూటమి విజయంతో.. గతానికి భిన్నంగా ఈసారి కడపలో మహానాడు జరపాలని నిర?యించారు. ఏర్పాట్లకు వర్షం అడ్డంకిగా మారినా 19 కమిటీలు వేసుకుని పనులను యుద్ధ ప్రాతిపదికన చకచకా చే సేశారు. గత మహానాడుల కన్నా మించి ఇక్కడ ఏర్పాట్లు చేయడం గమనార్హం. అతిథులకు సీమ వంటకాలతో విందు ఇస్తారు. 450 మంది కూర్చునే విధంగా వేదికను రూపొందించారు. పక్కనే సీఎంవో క్యాంపు ఆఫీసు, రక్తదాన శిబిరం, ఫొటో ఎగ్జిబిషన్, డైనింగ్, మీడియా పాయింట్, సమీపంలోనే 300 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు. సోమవారం వర్షంతో ఏర్పాట్లకు అడ్డంకులు ఏర్పడ్డాయి.

**మంత్రుల బ ృందం బిజీబిజీ** మహానాడు ఏర్పాట్లపై మంత్రుల బ ృందం సమీక్ష నిర్వహించింది. బహిరంగ సభకు జన సమీకరణపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అమరనాథ్‌రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ఆరిమిల్లి రాధాక ృష?, చింతమనేని ప్రభాకర్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితర నేతలు కడప ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మహానాడులో క్లీనింగ్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను మంత్రి వాసంశెట్టి సుభాశ్ పరిశీలించారు. స్వఛ్ఛమహానాడు కార్యక్రమానికి డ్రెస్‌కోడ్ జాకెట్లు ధరించాలన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, నిమ్మల, స్వఛ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభిరాం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ సత్యబాబు, పద్మరాజు ఈ కమిటీలో ఉన్నారు. భోజన వసతులపై మంత్రులు అనిత, అనగాని, సవిత, సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. కాగా మహానాడు బందోబస్తులో 5 వేల మంది పాల్గొంటున్నారు.

**చంద్రబాబు, లోకేశ్‌లకు స్వాగతం**

చంద్రబాబు రాత్రి 7.35 గంటలకు కడప ఎయిర్‌పోర్టులో దిగారు. పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, కలెక్టర్, ఎస్పీ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన 8 గంటలకు మహానాడు వేదిక వద్దకు చేరుకున్నారు. వేదిక వద్ద మంత్రులు అనగాని, సవిత, నిమ్మల, ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, పులివర్తి నాని తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. మహానాడు ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్షించారు. జిల్లా పేరును వైఎసఆర్ కడపగా మార్చడంతో టీడీపీ నేతలు చంద్రబాబుకు క ృతజ్ఞతలు తెలిపారు. లోకేశ్ కుప్పం నుంచి రోడ్డు మార్గాన రాత్రి 8.50 గంటలకు మహానాడు ప్రాంగణానికి చేరుకున్నారు. టీడీపీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ శ్రేణులతో ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న హెూటళ్లు, ప్రైవేటు ఫంక్షన్ హాళ్లు, పైవేటు విద్యా సంస్థలన్నీ కిటకిటలాడుతున్నాయి. పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వారితో కడప విమానాశ్రయం కూడా విమానాలతో బిజీ కానుంది. ఇక పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు సోమవారం కడపకు వచ్చి మహానాడు వేదిక వద్ద లోకేశ్‌ను కలిశారు.

**ప్రతి మహానాడులో పాల్గొన్నా** ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చా. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రతి మహానాడుకూ హాజరయ్యాను. తెలుగుగంగ, గాలేరు-నగరి, గండికోట సాగునీటి ప్రాజెక్టులన్నీ ఎన్టీఆర్ హయాంలో మొదలయ్యాయి. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఆ ప్రాజెక్టులను కొనసాగించడంతో పాటు దూరద ృష్టితో ఐటీ కంపెనీలు తీసుకొచ్చారు. ఇప్పుడు టీడీపీలోకి రాబోయే కాలానికి కొత్తతరం నేతలు రావాలి. యువకుడు లోకేశ్ ఆధ్వర్యంలో యువతరం రాజకీయాల్లోకి అడుగు పెట్టాలి.

# జాతీయ రహదారి పై కారు పల్టీ..

## అనంత జూనియర్ డాక్టర్ దుర్మరణం

**కోలార్ కర్ణాటక స్టేట్ మే 26 పల్లె వెలుగు ప్రతినిధి** ఆకస్మికంగా జరిగిన రోడ్డు ప్రమాదం ఓ మెడికో ని బలిగొంది. చైన్నె - బెంగుళూరు ఎక్స్ప్రెస్ హైవే కారిడార్లో సోమవారం కారు ప్రమాదం చోటు చేసుకుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్లో అనంతపురం నగరానికి యువ వైద్యుడు ప్రాణాలు కోల్పోయాడు. వివరాలు.. వైద్యుడు క ృష? జగన్ (24), అనంతపురం నగరంలోని ఇందిరానగరవాసి, తండ్రి పేరు వెంకటేశులు. క ృష? జగన్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కుప్పంలోని పిఈస్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ని పూర్తిచేసి ఇంటర్న్షి ఉన్నాడు. పనిమీద అనంతపురానికి వెళ్లిన ఆయన మళ్లీ సోమవారం తెల్లవారుజామున కాలేజీకి ఐటెన్ కారును నడుపుతూ బయల్దేరారు. కారు కోలారు జిల్లా బంగారుపేట తాలూకా సిద్ధనహల్లి వద్ద చైన్నె - బెంగుళూరు ఎక్స్ప్రెస్ హైవేలో వెళ్తూ వేగం వల్ల అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఓ టైర్ పేలిపోవడమే కారణమని తెలుస్తోంది. కారు నుజ్జునుజ్జుకాగా డాక్టర్ క ృష? ఘటనా స్థలంలోనే మరణించారు. ఉదయం 8:30 సమయంలో దురెటన జరిగింది. బంగారుపేట పోలీసులు చేరుకుని పరిశీలించి



మ ృతదేహాన్ని పోస్టు మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

# ప్రజావాణికి 40 ఫిర్యాదులు.

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచన.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 26:** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గ ృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 26:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందరరేగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందరరేగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం

హైదరాబాద్: తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (%ఖు=%) ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు కేటీఆర్. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉదౌటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

# పూర్తిస్థాయి డీజీపీగా హరీష్ గుప్తా

కావడం విశేషం. జమ్ముకశ్మీర్‌కు చెందిన హరీశ్ కుమార్ గుప్తా.. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈ నెల 28న మూడోసారి డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్న హరీశ్ గుప్తా 2027.. మే 27 వరకూ డీజీపీగా కొనసాగుతారు. కాగా, నిష్పక్షపాతంగా పని చేస్తారనే పేరున్న హరీశ్ గుప్తాను గతేడాది మే 6న ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ డీజీపీగా నియమించింది.

రాష్ట్రంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. అయితే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం స్థానిక బీసీలకు ప్రాధాన్యమిచ్చే క్రమంలో హరీశ్ గుప్తాను తప్పించి ద్వారకా తిరుమలరావుకు గతేడాది జూన్ 19న అవకాశం కల్పించింది. ఈ ఏడాది జనవరిలో ఆయన పదవీ విరమణ తర్వాత కూటమి ప్రభుత్వం ఫిబ్రవరి 1న గుప్తాకు మరోమారు డీజీపీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. రెండోసారి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన గుప్తా మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యమిస్తూ 'శక్తి' పోలీసింగ్‌ను అమలు చేశారు. పోలీసింగ్‌లోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశపెట్టి రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటుకు క ృషి చేశారు. నేరాల కట్టడితోపాటు రాష్ట్రంలో పోలీసింగ్ తీరుతెన్నుల్నే మార్చేశారు. ఆయన పనితీరును గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల కలెక్టర్ల సమీక్షా సమావేశంలో ఏపీ పోలీసు పనితీరు అదుతేమంటూ ప్రశంసించారు. అదే తనకన్నా సీనియర్లను కాదని పోలీసు బాస్‌గా గుప్తాను ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు అధికారుల్లో చర్చ జరుగుతోంది.

# జమిలితో దేశ ప్రగతి

'ఒకే దేశం - ఒకే ఎన్నిక' విధానం దేశ ప్రగతికి చేయూతనిచ్చే సంస్కరణ అని, ఇది దేశ జీడీపీకి ఊతమిచ్చే విధానమని ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అనే అంశంపై చెన్నైలో సోమవారం జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా ప్రసంగించిన పవన్ కల్యాణ్.. అనంతరం విలేకరులతో సమావేశమయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలు దేశానికి అవసరమైన మార్పని అన్నారు. ఎన్నికలనేవి ఒక నిరంతర ప్రక్రియలా మారి దేశ ప్రగతికి ఆటంకం కలిగిస్తున్నాయని, తరచూ ఎన్నికల నిర్వహణతో భారీ ఖర్చుతో పాటు సమయం కూడా వ ృథా అవుతుందని అన్నారు. ఒక ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో దాదాపు 800 రోజులు ఎన్నికల నిర్వహణకే కేటాయించాల్సి వస్తోందని గుర్తు చేశారు. జమిలి ఎన్నికల వల్ల దేశానికి లాభమే తప్ప.. ఎలాంటి నష్టం ఉండదన్నారు. భారత్‌లో జమిలి ఎన్నికల ఆచరణ సాధ్యమేనని వ్యాఖ్యానించారు. కానీ తమిళనాట ఈ వ్యవహారంపై తప్పుడు ప్రచారం జరుగుతోందని, ఇండియా కూటమి పక్షాలు ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. జమిలి ఎన్నికలు కావాలని మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి గతంలో బలంగా కోరుకున్నారని, 'నెంజిక్కు నీది' పుస్తకంలో కూడా ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారని పవన్ తెలిపారు. కానీ.. ఆయన సమర్థించిన ఈ వ్యవహారాన్ని ఆయన కుమారుడైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలినే వ్యతిరేకించడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా జమిలి ఎన్నికలు అంటుంటే ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా స్టాలిన్ ఈ వ్యవహారంపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన వైసీపీ.. 2024 ఎన్నికల్లో ఓడిపోయిందని గుర్తు చేస్తూ.. గెలిచినప్పుడు తమ గొప్పగా ప్రకటించుకున్న వైసీపీ.. ఓడిపోతే మాత్రం ఈవీఎంలు ట్యాంపర్ అయ్యాయంటూ అసత్య ప్రచారం చేసిందన్నారు. ఎన్నికల్లో గెలిచినపుడు ఈవీఎంలు సూపర్ అని, ఓడినపుడు ట్యాంపర్ అని గగ్గోలు పెట్టడం ఎంతమేరకు న్యాయమని ప్రశ్నించారు. తాను చాలాకాలం చెన్నైలోనే ఉన్నానని, తమిళనాడును వీడి మూడు దశాబ్దాలు దాటినా తనను ఈ గడ్డ వదలడం లేదని వ్యాఖ్యానించారు. "నాపై ఈ నేల ప్రభావం చాలా ఎక్కువ. తిరుక్కురళ్, మార్షల్ ఆర్ట్సతో పాటు సినిమా ప్రభావం నాపై ఎక్కువగా ఉండటానికి చెన్నైలో నివశించడమే కారణం. తమిళనాడు నేర్పిన పాఠాలు జీవితాంతం నాకు సూర్తి కలిగిస్తాయి" అని పవన్ అన్నారు. జమిలి అప్రజాస్వామికమని, దానివల్ల ప్రాంతీయ పార్టీలకు నష్టం వాటిల్లుతుందన్న వాదన నిజం కాదన్నారు.

**జనసేనను విస్తరించాలన్న ఆలోచన లేదు** పార్టీ అధినేతగా ఎలా ముందుకెళ్లాలో నిర?యం తీసుకోవాల్సింది నటుడు విజయ్‌యేనని పవన్ అన్నారు. ఎవ్వరినీ అనుసరించకపోవడం ఆయనకు మంచిదన్నారు. నటుడిగా రాణించడం వేరు... నటుడు రాజకీయాల్లో రాణించడం వేరని వ్యాఖ్యానించారు. ఎన్డీయే కూటమిలోకి విజయ్‌ని రప్పించడంపై ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. ఎన్‌డీఏ కూటమికి మద్దతుగా ప్రచారం చేయడం తన బాధ్యత అని, గతంలో మహారాష్ట్ర, కర్నాటక ఎన్నికల్లోనూ ప్రచారం చేశానని గుర్తు చేశారు. అవసరమైతే తమిళనాడు ఎన్నికల్లో కూడా ఎన్‌డీఏ కూటమికి ప్రచారం చేస్తానన్నారు. ఈసారి ఎన్నికల్లో ఇక్కడ ఎన్‌డీఏ కూటమి విజయం తథ్యమని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసుకునేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెబుతూ.. జనసేనను ఇతర రాష్ట్రాలకు విస్తరించాలన్న ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు.

# ఇది 136 ఏళ్లనాటి కొడాక్ కెమెరా...

**మే 26 పల్లె వెలుగు ప్రతినిధి** ఈ కెమెరా మోడల్స్ ఎప్పటివో తెలుసా..? 136 ఏళ్ళనాటివి.. నేటికాలంలో మొబైల్ ఫోన్లలో ఫొటోలు, తీసేవారికి ఇలాంటి కెమెరాల గురించి తెలియదు. ఇది కెమెరాలలో మొదటి రీల్ కెమెరా.. కోడాక్ కంపెనీది. ఒక్కసారి లోడ్ చేస్తే 100 ఫొటోలు తీయొచ్చు. ఆధునిక సాంకేతికత పెరగడంతో ఫిల్మ్ కెమెరాలకు కాలం చెల్లింది. ఒకప్పుడు ఫిల్మ్ కెమెరాలు ఫోటోగ్రఫీలో చాలా ప్రధానమైనవి. ఈ కెమెరాలతో ఫోటోలు తీయడానికి ఫిల్మ్ ఉపయోగించేవారు. ఆ తర్వాత ఫిల్మును కెమెరా నుంచి తీసి, డార్క్ రూంలో డెవలప్ చేసి ప్రింట్లు వేసేవారు. ఈ పద్ధతిలో ఒక ఫోటో ప్రింట్ చేయడానికి గంటల సమయం పట్టడంతో పాటు ఎక్కువ ఖర్చయ్యేది. డిజిటల్ కెమెరాలు, స్మార్ట్ ఫోన్ కెమెరాలు దర్శనమిస్తున్నాయి. స్మార్ట్ ఫోన్లలో



# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

## -కల్తీ విత్తనాలను అమ్మే వారిపై పీడీ యాక్ట్ అమలు చేయాలి




**నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు ):** నంద్యాల సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అంధ్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి జి సోమన్న మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని అన్నారు.జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ ప్రారంభమవుతున్నది. జిల్లాలో ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారు. వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదు. గ్రామసభలు నిర్వహించలేదు. దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారు. దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. నాణ్యతలేని విత్తనాలు అమ్ముతున్న షాపులలో ఇటీవల కాలంలో మన జిల్లాలో ఎక్కడా కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇంతవరకు అమలు చేయలేదు.ప్రస్తుత పరిస్థితులు రైతులు,కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కరప్ సీజన్లో రైతులకు అందవలసినవి.అన్ని రకాల పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో చిన్న,సన్న కారు మరియు కౌలురైతులకు అందించాలి.పచ్చిరొట్ట విత్తనాలను మరియు సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను పూర్తి సబ్సిడీతో అందించాలి.అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఖరీఫ్ సీజన్కే రైతన్నకు అందించాలి భూమిలేని కౌలు రైతులందరికీ ఈ పథకాన్ని వర్తింప చేయాలి.ఉత్పత్తి ఖర్చులు పెరిగినందున స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు అందించాలి.రెండు లక్షల రూపాయలు వరకు హామీ లేని పంట రుణాలు కౌలు రైతులకు అందించాలి.వ్యవసాయంత్ర పరికరాలను చిన్న,సన్న కారు రైతులకు మరియు కౌలురైతులకు పూర్తి సబ్సిడీతో అందించాలి.ప్రాజెక్టులు కింద ఉన్న ప్రధాన కాల్వలు, పంట కాల్వలు, పిల్ల కాల్వలలోగల గుర్రపు డెక్క, తోడికాడ తొలగించాలి.పేరుకుపోయిన పూడిక తీయాలి. తుప్పు పట్టిన గేట్లను తొలగించి కొత్త వాటిని అమర్చాలి.గ్రామ సభలు నిర్వహించి, భూ యజమాని ప్రమేయం లేకుండానే నేరుగా కౌలురైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు తక్షణమే జారీ చేయాలి.పెరుగుతున్న విత్తనాల ధరలను తగ్గించాలి. కల్తీ, నాసిరకం విత్తనాలు నిరోధించడానికి వ్యవసాయ శాఖ తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలి. అక్రమాలకు పాల్పడుతున్న విత్తన కంపెనీలను, డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు జిలాని బాలుడు శ్రీనివాసులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో చాంపియన్ షిప్ పోటీల్లో బేతంచెర్ల చిన్నారుల ప్రతిభ



**బేతంచెర్ల మే 26( పల్లె వెలుగు ).** గుంటూరు జిల్లా తెనాలి యూనిక్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఇండోర్ స్టేడియంలోఈ నెల 25 వతేది ఆదివారం నాడు జరిగిన ఫస్ట్ ఇంటర్ స్టేట్ చాంపియన్ షిప్ పోటీలలో బేతంచెర్ల పట్టణానికి చెందిన చిన్నారులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటిల్లో 9 మంది పాల్గొని విజేతలుగా నిలిచారు.ఎన్. అమృత,పి. శ్రావల్లి రెడ్డి,ఎన్. దివ్యశ్రీ,వి. పూరే?ంద్ర గోల్డ్ మెడల్ సాధించారు.వి. ప్రశాంత్ వల్లి,బి. ఉత్తేజ్ కుమార్ సిల్వర్ మెడల్స్ ను,యశ్వంత్,రిత్విక్ సాయి నీలకంఠమణి తేజరెడ్డిలు కాంస్య పథకాలను సాధించారు.బహుమతులను గెలుచుకున్న విద్యార్థులను మాస్టార్ వెంకటేష్ కోచ్ నాగన్న తదితరులు అభినందించారు.

## కుప్పంలో చంద్రబాబు నివాసం వద్ద ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ



**చిత్తూరు జిల్లా,బ్యూరో ( పల్లె వెలుగు) మే 26 :** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, శివపురంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద ప్రజల నుంచి సీఎం చంద్రబాబు సోమవారం అర్జీలు స్వీకరించారు. పలువురు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు. అనంతరం గుడిపల్లి మండలం, యామి గాని పల్లి వద్ద ద్రావిడ విశ్వవిద్యాలయం ఇందిరా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు సీఎం కుటుంబ సభ్యులందరూ బయలుదేరారు.

# వివాహం సందర్భంగా సేవా విరాళం



**-స్ఫూర్తి దాయకమైన ఆత్మకూరు సుదర్శనం శెట్టి సేవా దృక్పథం**

**-నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయలవిరాళం**

**నంద్యాల (ప్రతినిధి. మే 26 .పల్లె వెలుగు ):** నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పారిశ్రామికవేత్త ఆత్మకూరు సుదర్శనం శెట్టి తన మనవడి వివాహ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయల విరాళం అందజేశారు.ఆత్మకూరు సుదర్శనం శెట్టి, రుక్మిణమ్మ దంపతుల మనవడు మిథున్ శ్రీ వాత్సవ్, సింధూష ల వివాహం సందర్భంగా సేవా కార్యక్రమాల కోసం లక్ష రూపాయల చెక్కు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ లకు నూతన దంపతుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష?,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 1970లో ప్రారంభించినప్పుడు సభ్యుడిగా చేరిన ఆత్మకూరు సుదర్శనం శెట్టి 55 సంవత్సరాలుగా లయన్స్ సేవా సంస్థలో సభ్యునిగా కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలకు సహకారం అందించారని, తన మనవడి వివాహ సందర్భంగా చూపిన సేవా దృక్పథం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ తరపున ఆత్మకూర్ సుదర్శనం శెట్టిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సుదర్శనం శెట్టి సతీమణి రుక్మిణి, కుటుంబ సభ్యులు చంద్రమోహన్,నిర్మల,రవి కుమార్, మాధవి,రజత్ భార్గవ, ప్రతీక్ష ,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, ఆడిటర్ వంక దారి గోపాల కృష? మూర్తి, రవి ప్రకాష్, శ్రీకాంత్, కసెట్టి వేణుమాధవ్ ,చంద్రమోహన్,బాబురావు, సోమేశుల నాగరాజు, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి రండి,

### మహా పండుగ మహానాడు ను విజయవంతం చేయండి. మంత్రి సవిత .



**కడప చీప్ బ్యూరో మే 26 పల్లె వెలుగు** జమ్మలమడుగు నియోజకవర్గం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కార్యకర్తలు నాయకులతో సమావేశమైన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కడపలో ఈనెల 27,28,29 వ తేదీలలో జరిగే మహానాడును విజయవంతం చేయాలని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలిరావాలని తెలియజేసిన మంత్రి సవిత. ఈకార్యక్రమంలోజమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జి భూపేష్ , ఎమ్మిగనూరు శాసనసభ్యులు జయ నాగేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ తదితరులు పాల్గొన్నారు..




## సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు



**విజయవాడ. మే 26 . (పల్లె వెలుగు ):** కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సహకారం తో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ నుంచి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి అన్నారు.సోమవారం విజయవాడలోని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎ పి ఫుడ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ విజయకుమార్ యాదవ్ ను సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నరహరి విశ్వనాధ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ కు అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా కృషి చేస్తానని, రాష్ట్రం నుంచి సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా తనకు అవకాశం కల్పించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నరహరి విశ్వనాధ్ రెడ్డి అన్నారు.

## ది వుండెడ్ హార్ట్ దీర్ఘవితా రచన గొప్ప సాహిత్యం

**హైదరాబాద్, రవీంద్ర భారతి మే 26** కణిక – అక్షరయాన్ సంయుక్త నిర్వహణ లో ప్రఖ్యాత కవయిత్రి, రచయిత్రి ఆల్ ఇండియా రేడియో సీనియర్ అనౌన్సర్, అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి, రచించిన ది వూండెడ్ హార్ట్ దీరె కవిత పై కణిక వ్యవస్థాపక అధ్యక్షులు మోటివేషనల్ స్పీకర్, రచయిత్రి రమాదేవి కులకరి? సమీక్షల పోటీ నిర్వహించారు.హైదరాబాద్ రవీంద్ర భారతి లో మాతృవందనం కార్యక్రమంతో పాటుగా సమీక్షల పోటీ ఫలితాల విజయోత్సవం సభలో ముఖ్యఅతిథి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, సంచాలకులు మామిడి హరికృష?, పూర్వ ఎన్నికల అధికారి పార్థసారథి, ఐఏఎస్ పాల్గొన్నారు. గాయపడ్డ హృదయాలకు లేపనం,రెండు చందమామల అగ్ని గీతం ఊండెడ్ హార్ట్, ప్రబోధించిన గొప్ప సాహిత్యం సమాజ హితమవుతుంది. ఓ మహత్తర దీరె కవితా అన్నారు.పుస్తక సమీక్ష విజేతలు, ప్రథమ బహుమతి మక్కువ అరుణకుమారి, మంత్రి ప్రగడ శ్రీనివాసరావు ద్వితీయ బహుమతి,టేకుమళ్ళ వెంకటప్పయ్య,లహరి తృతీయ బహుమతి,నామని సుజనా దేవి, విజేతలగా నిలిచినఅందరిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి సృజన గుమ్మళ్ళ ఐఏఎస్,రష్మీ కండ్లేకర్ మిస్ట్రెస్ తెలంగాణ దుంప శ్రీదేవి అభిజ్ఞ భారతి చైర్మన్, సీతా చారిటబుల్ ట్రస్ట్ రాణి నల్లమోతు, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## పసుపు పండుగ మహానాడుకు కుమ్మర శాలివాహన సోదర,సోదరిమనులు తరలిరావాలి

### -చైర్మన్ నడికుడి వెంకటేశ్వరావు



**పల్నాడు. మే 26 . పల్లె వెలుగు ):** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలో విలేకరుల సమావేశంలో నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన యువసేన మీడియా కమిటీ చైర్మన్ నడికుడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఈనెల కడపలో 27,28,29 వ తేదీల్లో జరిగే మూడు రోజుల పసుపు పండగకు కుమ్మర శాలివాహన సోదర,సోదరిమనులు అధిక సంఖ్యలో తరలిరావాలని నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన యువసేన మీడియా కమిటీ చైర్మన్ నడికుడి వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు.అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరుపుకునే పండుగ మహానాడు నాడు అన్న ఎన్టీఆర్ పేదలు,బడుగు,బలహీనవర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ,పార్టీ స్థాపించిన 6 నెలలోనే అధికారంలోకి తీసుకు వచ్చి చరిత్ర సృష్టించారని.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని.అదే వరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెట్టించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని.అభివృద్ధి అంటే గుర్తొచ్చేది బాబే నని.ఐటి మరియు అనేక పరిశ్రమలు స్థాపించిన విజన్ ఉన్న గొప్ప నాయకుడు,అమరావతి సృష్టికర్త చంద్రబాబు.అలానే 2019 వైసీపీ పాలనను అంతమొందించటానికి సాగిస్తే పాదయాత్ర లేదంటే దండయాత్ర అని యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకోని పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ కార్యకర్తలే నా కుటుంబం అంటూ ముందుకు నడుస్తున్న యువ నాయకుడు లోకేష్ అన్న.వారిరువురికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని.దేశంలో ఏదైనా సెక్యులర్ పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని పార్టీ స్థాపించిన నాటి నుంచి బీసీ కులాలు,కుమ్మర్లు పార్టీకి అండగా ఉన్నారని.మరీ ముఖ్యంగా 2019-2024 జగన్ అరాచక పాలనలో ఎంతో వివక్షకు గురి అయిన కుమ్మర్లు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారని. 2024లో పార్టీ అధికారంలోకి రావడానికి కుమ్మర్లు కృషి ఎంతో ఉందని ఇకముందు కూడా పార్టీకి అండగా ఉంటామని కుమ్మర శాలివాహన సోదర,సోదరిమనులందరూ చాటి చెప్పేలా కలిసి పెద్ద ఎత్తున మహానాడుకు తరలిరావాలని,ఈ పసుపు పండగ మహానాడును జయప్రదం చేద్దామని నవ్యాంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన యువసేన మీడియా కమిటీ చైర్మన్ నడికుడి వెంకటేశ్వరావు కోరారు.

## కేజీబీవీ స్కూలు నందు సీట్లు భర్తీ

### - ప్రిన్సిపల్ శైలజ



**నందవరం పల్లె వెలుగు మే 26** నందవరం కేజీబీవీ స్కూల్ నందు సీట్లు భర్తీ కావడం జరిగిందని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు.ఆమె సోమవారం మీడియాతో మాట్లాడారు.గత నెలలో కేజీబీవీ స్కూల్ ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించిన 6 వ తరగతి 40 సీట్లు,ఇతర తరగతి సీట్లు భర్తీ అయినట్లు ఆమె చెప్పారు.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ 19 సీట్లు ఖాళీలు ఉన్నాయని చెప్పారు.విద్యార్థులు ఆఫ్ లైన్ ద్వారా స్కూల్ దగ్గరికి వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## కారు ఢీ వ్యక్తి మృతి...



**పల్లె వెలుగు వెలుగోడు:** శాబోలు నరసింహుడు, వయస్సు 70 సం.లు, %ం/శీ% పగులయ్య, బోయరేవుల గ్రామము, వెలుగోడు మండలము అను అతను బోయరేవుల బస్ స్టాండ్ దగ్గర రోడ్ కు ఎడమ వైపు నడుచుకుంటూ వస్తుండగా కార్ నెంబర్: ఏపీ 21 ఏ ఎల్ 7677 ను దాని డ్రైవర్ జంబి రాజేంద్ర అతివేగముగా మరియు అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి వెనకవైపు నుండి గుద్దగా తలకి బలమైన రక్తగాయము కాగ అతనిని 108 అంబులెన్స్ నందు చికిత్స నిమిత్తం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అప్పటికే మరణించడం జరిగినది అను ఫిర్యాదు మేరకు వెలుగోడు ఏ ఎస్ ఐ. ఎస్. హెచ్. హుస్సేన్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టడమైనది.

# యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టండి




**-నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి**
**-సచివాలయాల సిబ్బంది ద్వారా యోగ పట్ల ఉత్సాహం, అవగాహన కల్పించండి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు ):యోగాసనాల ద్వారా మంచి ఆరోగ్యం చేకూరుతుందని... యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్రపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి యోగ యోగ పై అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఒక్కరిని యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది వారి కుటుంబ సభ్యులందరూ నమోదు కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి శ్రామికులు, కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులందరూ యోగాంధ్రా కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు మాస్టర్ ట్రైనర్లు 130 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరి ద్వారా ప్రతి మండలంలో 200 మందికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిక్షణ పొందే వ్యక్తులందరూ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న ఐదు పర్యాటక ప్రదేశాల్లో కూడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని... ఈ నెల 31వ తేదీన శ్రీశైలం ఆలయ ప్రాంగణంలో 1000 మందిచే యోగ ఆసనాలు చేయించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.



అలాగే జూన్ 7వ తేదీన మహానందిలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేందుకు అధికారుల సిద్ధం అవ్వాలని కలెక్టర్ తెలిపారు. నంద్యాల పట్టణంలో జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో చిన్నారులు, యువతను కూడా భాగస్వామ్యం చేసేందుకు యోగాకు సంబంధించి పలు పోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఎ పిడి, డిప్యూటీ సిఈఓలను ఆదేశించారు. యోగ ట్రైనర్స్ ద్వారా శిక్షణను ఇప్పించేందుకు ఆయుష్మాన్ శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపండి

**-సర్వే ప్రక్రియను పూర్తి చేయండిలి**
**-పిజిఆర్ఎస్ కు 246 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు0ంతంతంతంత):ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన 48 దరఖాస్తులను పరిశీలించి జాగ్రత్తగా నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న 1374 ఫిర్యాదులకు సంబంధించిన ఆడిట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి ఇంకా 42.83 శాతం పెండింగ్లో ఉన్న డేటాను త్వరితగతిన సేకరించేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా మన మిత్ర క్యాంపెయిన్ కు సంబంధించి ఇంకా 12,724 పెండింగ్ ఉందని, సిటిజెన్ ఈకేవైసి 2,23,024 మందికి పెండింగ్ లో ఉన్నాయన్నారు. చిల్డ్రన్ వితౌట్ ఆధార్ 6,554, హౌసింగ్ ఇమేజ్ జియో కోఆర్డినేట్ కు సంబంధించి 622 పెండింగులో ఉన్నాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంకా ఈ కార్యక్రమంలో 246 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిరీ?త గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.




# క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయి





**-ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభం**
**-ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు):నంద్యాల .... క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు .ఈ సందరరేగా 28 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మరియు మాజీ కౌన్సిలర్ కృపాకర్ , 33 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో ఫారుక్ యువసేన సభ్యులు స్థానిక ఎస్పీజీ గ్రౌండ్ నందు ఎస్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేసినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గెలుపు ఓటములు సహజమని ఎవరు గెలిచినా ఎవరు ఓడిన అదేరపడకుండా మరల గెలవడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధనరాజ్ , మధు , సాయి , ప్రవీణ్ , 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , జార్జ్ , శరత్ , రంజిత్ , మాభాష , మున్నా , బేగ్ , ఇమాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికను అత్యాచారం చేసి చంపిన నిందితుడిని వెంటనే ఉరి తీయాలి

చాగలమర్రి. మే 26 . పల్లె వెలుగు ):చాగలమర్రి లోని విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆఫీస్ వద్ద పిఎస్వైఎఫ్( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య), టి ఆర్ ఎస్ ఎఫ్ ( తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య)ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఓబులేసు కత్తి, జయరాజు,బయన్నలు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కడప జిల్లా మైలవరం మండలం లోని కంబాలదిన్నె గ్రామంలో వివాహ నిమిత్తం ప్రొద్దుటూరలో ఉంటున్న చాగలమర్రి మండలం తోడేండ్లపల్లి గ్రామనికి చెందిన ఒక దళిత కుటుంబం వెళితే ఆ కుటుంబానికి సంబంధించిన నాలుగేళ్ల చిన్నారిని మోరగుడికి చెందిన రహమతుల్లా అనే వ్యక్తి అతి దారుణంగా కిరాతకంగా అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన జరగడం జరిగింది. దీనిని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఖండిస్తున్నామని ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన రహమతుల్లాను వెంటనే భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారము ఉరితీయాలని చిన్నపిల్లలు అని చూడకుండా చిదిమేసే ఇలాంటి కామాంధులను సమాజంలో తిరగనియ్యరాదని ఇలాంటి వారిపై ఫోక్సో కాకుండా ఇంకా ప్రత్యేకమైన చట్టాలను ఉపయోగించాలని ఈ సంఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషనర్, మహిళా కమిషన్ కలుగా చేసుకుని అతనికి ఉరి శిక్ష పడేలాగా కృషి చేయాలని దళిత కుటుంబానికి చెందిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని వారికి ఓదార్పు నివ్వాలని వారి కుటుంబానికి తక్షణమే ప్రభుత్వ సహాయం అందించాలని ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతోంది రాష్ట్రంలో ఆడపిల్లలకు ఆడవారికి పూర్తి స్వాతంత్ర్య స్వేఛో ఇంకా రానట్టు ఆడ మహిళ ఒంటరిగా తిరగాలంటే ఎంతో మంది కామందులను దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఈ కాలం సంభవించింది దీనిపై కూడా ప్రభుత్వం చొరవ చూపి ప్రత్యేకమైన మహిళా చట్టాలతో విద్యార్థులను చిన్నపిల్లలను అందులో ముసలి మహిళలను యువతులను కాపాడాలని



ఇలాంటి సంఘటనలు రాష్ట్రం లో జిల్లాల్లలో మరోసారి పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని వారికి ప్రభుత్వం ఉద్యోగంతో పాటు సదుపాయాలు ఇల్లు కల్పించాలనిసందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీ ఏర్పాటు



నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా నూతన కమిటీని జాతీయ అధ్యక్షులు వీరపల్లి శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చిందు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ చైతన్య వేదిక జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు రాష్ట్రవ్యాప్తంగా బీసీలను రాజకీయంగా ఆర్థికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశయంతో ప్రతి జిల్లాలోనూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అధ్యక్షులు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా బీసీల జనాభా ఎక్కువగానే ఉంది కానీ రాజకీయంగా ఏ ఒక్కరు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోవడం జరగలేదని ఆయన అన్నారు ఎంత కాలం ఈ విధంగా బీసీలు ఒదిగి ఉండాలి ఎంత కాలం ఎలా ఒకరి కిందనే పనిచేస్తూ బతకాలి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నంద్యాల నూతన జిల్లా కమిటీ ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.నూతన నంద్యాల జిల్లా కమిటీకి ఆయన అభినందనలు తెలిపారు.బీసీల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్క రూ కలిసి పనిచేయాలని కమిటీకి సూచించారు నంద్యాల నూతన జిల్లా కమిటీని సభకు పరిచయం చేశారు.బీసీ చైతన్య వేధిక నూతన జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులు గా :-వివి రమణయ్య గౌడ్ ,జిల్లా అధ్యక్షులు :-ఇంటి వెంకట సుబ్బయ్య ,ఉపాధ్యక్షులు :-పడమటింటి వెంకటాద్రి మండ్ల గంగాధర్,ఎన్.పి నవీన్ ,ప్రధాన కార్యదర్శి :-చల్లా మద్దిలేటి,కార్యదర్శి :ఎం. రామకృష? ,వై. బాల మద్దిరాజు నంద్యాల పట్టణ అధ్యక్షులు గా రెడ్డిచర్ల ప్రసాద రాజు లను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ అధ్యక్షులు వంగా అరుణ్ కుమార్ గౌడ్ హాజరయ్యారు నూతన కమిటీకి అరుణ్ కుమార్ గౌడ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు.



# నిరుద్యోగ యువత జాబ్ మేళా ద్వారా ఉపాధి పొందండి





**-జూన్ 5వ తేదీన బనగానపల్లిలో కెజిఆర్ డిగ్రీ కళాశాల జాబ్ మేళా**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల (ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు ):ఉపాధి అవకాశాల కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు కోసం యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తద్వారా ఎంతో మంది యువత ఉపాధి పొందడం జరిగిందన్నారు. ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు కల్పించడం జరుగుతుందన్నారు. జూన్ నెల 5వ తేదీన బనగానపల్లి నియోజకవర్గంలో కెజిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు 15 ప్రైవేటు కంపెనీల యూనిచార్మ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, డైకిన్, క్వేస్ కార్ప్ , అన్నపూర? ఫైనాన్స్ లిమిటెడ్, మెడ్ ప్లస్, ఆర్బిఎస్ ట్రాన్స్మిషన్, జొమాటో, దొడ్ల డైరీ, అమిటి మార్కెటింగ్, ఆల్ డిక్సన్ టెక్నాలజీ, హెటిరో, యాక్సిస్ బ్యాంక్, షిరిడి సాయి ఎలక్ట్రికల్స్, అమెజాన్ కు చెందిన ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఐటిఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ (మెకానికల్), బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరములకు సంబంధించి 8688651650, 9705998056 నెంబర్లకు లేదా %ఋఱజూబఅఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% సంప్రదించాలన్నారు.



## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి





### ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు
### లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడకపోతే చర్యలు తప్పవు
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు**....పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు.. అదే విధంగా ఏడి, సర్వే కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. క ృష?గిరి తహసిల్దార్ లాగిన్ లో 11 రోజుల నుండి ఒక అర్జీ, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 7 రోజుల నుండి 2 అర్జీలు, మండల సర్వేయర్ లాగిన్ లో 9 రోజుల నుండి ఒక అర్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి, ఒక అర్జీ 8 రోజుల నుండి, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లాగిన్ లో 2 అర్జీలు 7 రోజుల నుండి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, సాంఘిక సంక్షేమ శాఖ లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి చూడకుండా ఉన్నాయన్నారు.. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 21, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, నగరపాలక సంస్థ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. అదేవిధంగా జూన్ 21 వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## నిర్దేశిత గడువులోపు సమస్యలు పరిష్కారించాలి
### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
### ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు



**కర్నూలు పల్లె వెలుగు0ంతంతంతంత.**ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి, అర్జీదారుల మెప్పు పొందే విధంగా అధికారులు పనిచేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు జాప్యం చేయకుండా తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.



**కర్నూలు పల్లె వెలుగు**...జిల్లాలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం జూన్ 2వ తారీఖున ప్రారంభమ వుతుందన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా లోని హై రిస్క్ ప్రజలను గుర్తించి వీరందరికి వ్యాధి లక్షణాలు ఉంటే %చీూూూ% టెస్ట్ చేయడం లేకుంటే ఎక్స్రే టెస్ట్ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధి బయటపడినచో చికిత్సను ప్రారంభింపచేయడం జరుగు తుందని తెలిపారు.. హై రిస్క్ పాపులేషన్ను 7 బాగాలుగా విభజించడం జరిగిందన, 60 సంవత్సరాలకు పైన ఉన్న వ్యక్తులు, మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్, గతంలో ఐదు సంవత్సరాలకు ముందు టీబీ చికిత్సను తీసుకున్నవారు, పొగ త్రాగు వారు, మద్యం సేవించువారు, గనులలో పని చేయువారు, పరిశ్రమలలో పనిచేయువారు, కారాగారాలలో ఉన్నవారు, నిరాశ్రయులు, అనాధ శరణాలయాలలో ఉండువారు, ఇలాంటి చోట ఉన్న వారందరికి ఈ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధికి సంబంధించిన పది లక్షణాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ మిత్ర, %ఱఖఅ-దీషుస్త్రఅఖతీఅ%లలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని అందించుటకు దాతలు – అందరు జిల్లా మరియు మండల అధికారులను, పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని స్వఛరేదంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిక్షయ్ మిత్ర ప్రతి టిబి వ్యాధిగ్రస్తునికి పోషకాహారాన్ని అందే విధంగా బాధ్యత తీసుకొని టీబీ వ్యాధి అంతం కొరకు వారి సహాయం అందించాలని కలెక్టర్ అన్నారు. స్థానిక నాయకులు, స్వయం సహాయక బ ృందాలు, ఆరోగ్య కమిటీలు మరియు పట్టణ/గ్రామీణ సంస్థలలో %ఐదీ% అవగాహన సెషన్లను నిర్వహించడం ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని. పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని %ఐదీ% రోగులు మరియు వారి కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మరియు అదనపు పోషక మరియు నైతిక మద్దతును టిబి వ్యాధిగ్రస్తులకు అందించవలసిందిగా కలెక్టర్ తెలియ జేశారు.ఇంటెన్సిఫైడ్ ప్రచారానికి, పంచాయతీ రాజ్, పిడి డిఆర్డిఏ, పిడి మెప్మా, వంటి అన్ని ఇతర విభాగ అధికారులు ఈ జాతీయ ప్రాధాన్యత చొరవలో చురుకుగా పాల్గొని మరియు సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శాంతి కళ, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, %ఉచీమీ% డాక్టర్ జి. మల్లికార్జున రెడ్డి, జిల్లా టిబి సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతం
### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,



**కర్నూలు పల్లె వెలుగు.**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సర్జరీ విభాగంలో 15 ఏళ్ల ఎలిషా రాణి (%జుశ్రీఅంష్ఱ ఖఅఱ, 15/ఖీ%, పాములపాడు నివాసితురాలు) వాంతుల్లో రక్తస్రావం వంటి లక్షణాలతో ఆసుపత్రికి వచ్చారు. ఆమెకు పరీక్ష నిర్వహించగా అన్నవాహిక వేరిసెస్తో కూడిన పోర్టల్ హైపర్టెన్షన్గా నిర్ధారణ అయ్యింది. హెమోగ్లోబిన్ 6 గ్రాములు, ప్లేట్లెట్ కౌంట్ 60,000గా ఉండడంతో ఎండోస్కోపిక్ బ్యాండ్ లిగేషన్ చేశారు. అనంతరం శస్త్రచికిత్సా పరిశీలనలో స్ప్లీనోరీనల్ షంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం ప్లేట్లెట్ కౌంట్ 5 లక్షలకు పెరిగింది. శస్త్రచికిత్సానంతరకాలం అనుకూలంగా సాగింది మరియు లక్షణాలు పూర్తిగా తగ్గిపోయాయి అని అన్నారు.మరొక పేషెంట్ రోగిణి, 29 ఏళ్ల పర్వీన్ (%ఖుతీజవవఅ, 29/ఖీ%, బాలవెంకటాపురం, అనంతపురం జిల్లా) గరాశేయ రక్తస్రావంతో ఆసుపత్రికి వచ్చారు, ఇది పోర్టల్ హైపర్టెన్షన్కు అరుదైన ప్రదర్శన. ఎండోస్కోపీలో ఈమెకు కూడా అన్నవాహిక వేరిసెస్ గుర్తించి బ్యాండ్ లిగేషన్ అనంతరం శస్త్రచికిత్సా పరిశీలనలో పెద్ద పరిమాణంలో కొల్లాటెరల్స్ మరియు పోర్టల్ క్యావెర్నోమా గుర్తించబడినట్లు తెలిపారు. స్ప్లీనెక్టమీ నుంచి నిర్వహించబడగా, స్ప్లీన్ బరువు 1.5 కిలోలుగా నమోదు అయ్యింది. ప్రాథమికంగా 50,000గా ఉన్న ప్లేట్లెట్ కౌంట్ ఆపరేషన్ అనంతరం 4 లక్షలకు పెరిగింది. శస్త్రచికిత్సానంతర కాలం ప్రశాంతంగా సాగింది.ఈ శస్త్రచికిత్సలను డాక్టర్ రామక ృష? నాయిక్ నిర్వహించారు వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం , అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మన్సూర్ బాషా , డాక్టర్ ప్రణీత్ మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బ ృందంలో భాగమయ్యారు అనస్తీషియా విభాగాన్ని ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ నేతృత్వం వహించగా, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళి ప్రభాకర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రఘు ప్రవీణ్ మరియు డాక్టర్ సంధ్యా కీలక పాత్ర పోషించారు వీరందరికీ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ మరియు ఆసుపత్రి సూపరిండెంట్ శస్త్రచికిత్స బ ృందాన్ని అభినందించినట్లు తెలిపారు.

## మనిషి జీవితంలో యోగా భాగం కావాలి



### జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య

**కర్నూలు, పల్లె వెలుగు** ....మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు.. సోమవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియం లో యోగా కార్యక్రమం నిర్వహించారు... ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జేసీ తెలిపారు..ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు.. మండల స్థాయిలో యోగా కాంపిటీషన్ కి సంబంధించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి పోటీల్లో పాల్గొనేలా అవకాశం కల్పించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రజలందరినీ యోగ కార్యక్రమంలో



భాగస్వామ్యులను చేస్తూ చైతన్య పరచాలని జేసీ పిలుపునిచ్చారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఎంపిడిఓ, తహసీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, బ్రహ్మ కుమారీ లు, యోగభ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు..

## కడప గడప మహానాడు ను చారిత్రాత్మకంగా జరుపుకుందాం
### సి. బెళగల్ మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్



**సి బెళగల్ పల్లె వెలుగు మే 26** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహానాడు తెలుగుదేశం పార్టీ ఆవిరావేం తర్వాత కడప గడపలో ఈనెల 27, 28, 29, – 2025 తేదీలలో మహానాడు గతంలో ఎన్నడు జరగని విధంగా కనివిని ఎరుగని రీతిలో నిర్వహించ బడుతుందని. 27వ తేదీ పార్టీ ప్రతినిధుల సభ పార్టీ విధివిధానాలు సిద్ధాం తాలుకార్యచరణ పై కేడర్ కు దిశా నిర్దేశం చేయనున్నారని. 28వ తేదీ ప్రతినిధుల సభతో పాటు కూటమిప్రభుత్వంచేపట్టిన పలు అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మానంపై చర్చించనున్నారు. 29వ తేదీ 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిం చనున్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజ కవర్గము నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు అదే విధం గా విషు? సేన అభిమానులు కడప మహానాడు ను చారిత్రాత్మకంగా జరుపుకుందామని అన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి

### పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి
### 21వ వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కల్లూరు పల్లె వెలుగు..**నగర పరిధిలో నూతన కాలనీలు అధికంగా ఉండే కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం 21వ వార్డు ఎన్జీవో కాలనీ, ఎఫ్సిఐ కాలనీ–2 నందు రూ.48.32 లక్షలతో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు అడిగిన వెంటనే రూ.50 కోట్లు కేటాయించి, కర్నూలుపై తనకున్న ప్రేమను ముఖ్యమంత్రి చంద్రబాబు చూపారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ.. నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక ద ృష్టి సారించామని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని వెల్లడించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా, నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు కమిషనర్ వెల్లడించారు.కార్యక్రమంలో ఇంచార్జ్



ఎస్ఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండండి
### జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు**....వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందరరేగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండా లని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. ముఖ్యం గా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు..హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిధిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచిం చారు.. అలాగే నీటి ఉధ ృతి ఎక్కువగా ఉన్న చోట వాగులు, ఏరులు దాటరాదని కలెక్టర్ సూచించారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం





## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

కర్నూలు పల్లె వెలుగు...కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ చెందిన శిరీష, భాను రాథోడ్ లు రూ.3 లక్షలు తీసుకొని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్ చెందిన జమున ఫిర్యాదు చేశారు.

2)ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ%శీ% లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ . 6 లక్షలు తీసుకొని మోసం చేశాని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు , బాలాజీ నగర్ కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు.

3) గుర్తుతెలియని వ్యక్తులు నా వివరాలు సేకరించి నా పేరు మీదుగా అసభ్య పదజాలంతో ఉత్తరాలు( ఫేక్ లెటర్స్ ) పంపుతున్నారని, వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్ట్ కూడా చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , మద్దూర్ నగర్ కి చెందిన నగేష్ ఫిర్యాదు చేశారు.

4) మా పై ఉన్న కేసులు కొట్టి వేసినా కూడా, పొలాలను వ్యవసాయం చేసుకొనివ్వకుండా అడ్డుపడుతున్నారని , కొంతమంది వ్యక్తులు వచ్చి దురాషేలాడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలోనికి రానివ్వడం లేదని మంత్రాలయం మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన సుధాకర్, సుదర్శన్ , నర్సప్పలు ఫిర్యాదు చేశారు .

5) నాకు ఒకటే కుమారుడు. మద్యం సేవించేందుకు ప్రతి రోజూ డబ్బులు ఇవ్వాలని తల్లి అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులు పగలగొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ పాతబస్తీకి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి తో పాటు డి సి ఆర్ బి సిఐ గుణ శేఖర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజ మూర్తి ఉన్నారు.

# గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్

## కర్నూలు జిల్లాలో 07 గ్రామాలు ఎంపిక

## జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



కర్నూలు పల్లె వెలుగు......గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం క ృషి చేస్తోందన్నారు.. 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు.. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ స్థాయిలో హౌసింగ్, రోడ్లు, ఎల్పిజి తదితర మౌలిక వసతుల కల్పన, వైద్య ఆరోగ్యము, పోషకాహారము,విద్య, శిక్షణ, విద్యుదీకరణ, కనెక్టివిటీ, ఆర్థిక సాధికారత లక్ష్యాలతో 17 శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాలను ఈ పథకం కింద అభివ ృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## -ఐగాట్ కోర్సులను పూర్తి చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు. ):ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తి పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణా నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశు భ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుద్ధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డిఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్ లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని అందులో 3 తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర?త సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# పిజీఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

## - తహసిల్దార్ ఉమారాణి

కొత్తపల్లి- పల్లె వెలుగు. : మండల ప్రజలు రైతులు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ మేరీలు సూచించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మండల స్థాయిఅధికారులతో ప్రజాసమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల, రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఇద్దరు రైతులు భూమి సర్వే కోసం, ఒక్క రైతు భూమి ఆన్లైన్ సమస్య పరిష్కారం చేయాలని వినతులు చేసుకున్నారని తెలిపారు. ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారి చేశామని చెప్పారు.

# కోట్ల ను కలిసిన టిడిపి నేతలు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు. మే 26 కర్నూలు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ని సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, ముగతి వీరారెడ్డి,అడ్వకేట్ కే.టి. మల్లికార్జున,మల్కాపురం పురుషోత్తమ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడివెల్ల లింగన్న, ఎమ్మిగనూరు మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, కె. తిమ్మాపురం కురుమన్న, రాయచోటి సుధాకర్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్ కోలంట్ల నాగరాజు, నడువులయ్య, కడివెళ్ల బడే సాబ్,గోపాల్ తదితరులు కోట్లను కలిశారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ మహానాడు రాయలసీమ కడపలో పసుపు పండుగల జరుగుతుందన్నారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజన్ తోనే సంక్షేమ రాజ్యమని, అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో ఘనవిజయాలు సాధించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాజధాని అమరావతిని పునర్జీవం పోసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు 49 వేల కోట్ల రూపాయలతో 11 ప్రాజెక్టులకు మే 2 న దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడం రాష్ట్ర చరిత్రలో మరువనిదని పేర్కొన్నారు.

# సేవాకార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నాం



## -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. మే 26 . పల్లె వెలుగు. ):శిల్పా సేవాసమితి ద్వారా గత 15 సంవత్సరాల నుండి భగవంతుని మరియు ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పేదింటి మహిళల ఉపాధికల్పనకు తమవంతుగా చేస్తున్న సేవాకార్యమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా భలోపేతం కావాలని ఆయన కోరారు. సోమవారం స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 180 మంది లబ్దిదారులకు 26లక్షల 20వేల రూపాయల విలువగల చెక్ లను ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాల నుండి శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్విరామంగా చేపడుతున్నామని, అందుకు భగవంతుని, ప్రజల ఆశీర్వాదాలు తమపై ఉన్నాయన్నారు. పేదింటి మహిళలకు ఉపాధికల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను చేపడుతూ నేటికి 8వేల మంది మహిళలకు ఉచితంగా వివిధ ఉపాధి రంగాలలో శిక్షణ అందించామన్నారు. అలాగే రాష్ట్రంలో నిర్వహిస్తున్న కో-పరేటివ్ బ్యాంక్ లలో నూటికి నూరుశాతం రుణాల రికవరీ చేసిన ఏకైక సంస్థగా గుర్తింపు కలిగినదని, అందుకు శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ సిబ్బంది క ృషి, లబ్ధిదారులైన మహిళల క్రమశిక్షణ, నిబద్ధత మాత్రమేనన్నారు. భవిషత్తులో పేద మహిళలను మరింత అభివ ృద్ధిలోకి తీసుకురావాడానికి క ృషిచేస్తున్నామని, అందుకు వారి సలహాలను, అభిప్రాయాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రుణాలు పొందిన లబ్ధిదారులైన మహిళలు సకాలంలో తిరిగి చెల్లించి తోటి




మహిళలకు సహకరించాలని తద్వారా మరింత పురోగతి సాధించడం జరుగుతుందని సూచించారు. సేవాకార్యక్రమాలను నిర్వహించడం వల్ల తమకు సంత ృప్తి కలుగుతుందని, కాబట్టి ఓడినా గెలిచినా శిల్పా సేవాసమితి ద్వార చేపడుతున్న సేవాకార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్నామన్నారు. భవిషత్తులో మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎంపీపీ శెట్టి ప్రభాకర్, కౌన్సిలర్ చంద్రశేఖర్, వైఎస్సార్సీపీ నాయకుడు శ్రీరాములు,మా బాషా ,శివ నాగిరెడ్డి, మహిళా సహకార్ బ్యాంక్ మేనేజర్ హరిలీల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి పేరు మీద ఉన్న భూమిని కాపాడండి

## తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన వాల్మీకి గ్రామ పెద్దలు



నందవరం పల్లె వెలుగు. మే 26 నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామానికి చెందిన సర్వే నంబర్ 143. %బ్రా%. నంబర్ 821 మహర్ష వాల్మీకి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వాల్మీకి గ్రామ పెద్దలు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది మాచాపురం గ్రామం పెద్దలు వ్రాసుకున్న విన్నపము ఏమనగా మాచాపురం గ్రామానికి చెందిన సర్వే నంబరు 143 వాల్మీకి భూమి నీ అందరూ గ్రామ ప్రజలు కలిసి పూర్వం మా పెద్దలు వాల్మీకి మహర్షి పేరు మీద ఐదు ఎకరాలు భూమిని కేటాయించడం జరిగింది. గ్రామ పెద్దలు అందరూ కలిసి ఒక గ్రామ పెద్దమనిషికి కౌలుకు ఇవ్వడం జరిగింది. హ్రగ్రామ పెద్దమనిషి ప్రతి సంవత్సరానికి ఎకరానికి 10000 వాల్మీకి పేరుమీద కౌలు కట్టేవాడు కానీ 2025 సంవత్సర మాత్రం కౌలు కట్టడం లేదు అది నా పేరు మీద రిజిస్ట్రేషన్ అయింది అని చెప్పడం జరిగింది. మెటీల ప్రకారంగా 50 మందికి ఒక మేటిగా 60 సెంట్లు భూమిని ఇవ్వడం జరిగింది అందులో కొంతమంది మెటీలు ఆన్లైన్కి ఎక్కించుకోవడం జరిగింది. కానీ మిగిలి ఉన్న భూమి నాలుగు ఎకరాలు 30 సెంట్లు భూమిని ఒక పెద్ద మనిషి వ్యవసాయ సహకార సంఘం సొసైటీ వారి దగ్గర నుంచి రిజిస్ట్రేషన్ 05/07/2023. డాక్యుమెంట్ నెంబర్ 6921/2023 రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది.మా భూమిను తిరిగి వాల్మీకి మహర్షి పేరు పై ఎక్కించాలని కోరడమైనది తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ సమస్యను ఇంక్వైర్ చేసే సమస్యను తీరుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ విఆర్వో వాల్మీకి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జీవో 98 నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి :సిపిఎం

**ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం,**

**ప్రజా సంఘాలపై నిరుద్యోగులపై గత ప్రభుత్వం లో కేసులు**

**ముఖ్యమంత్రి మంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**




నందికొట్కూర్ మే 26( పల్లె వెలుగు.) నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా నీటిమపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి స్థానిక ఎమ్మెల్యే వరకు హామీలు ఇవ్వడం తప్ప ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శిస్తున్నాయి అని సిపిఎం నాయకులు పీ,పక్కిరి సాహెబ్ ప్రభుత్వాలను విమర్శించారు, సోమవారం నందికొట్కూరు కోర్టుకు హాజరైన సందర్భంగా సిపిఎం నాయకులు నిరుద్యోగ సంఘం నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి. పక్కిరిసాహెబ్ మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ముచ్చుమరి ఎత్తిపోతల పథకానికి జలహారతికి ఇచ్చేందుకు వచ్చిన సందర్భంగా శ్రీశైలం నీటి ముంపునిరుద్యోగులకు కటాఫ్ తేదీ పెంచుతూ రెండవ జాబితాకు అర్హులైన నిరుద్యోగులను ఎంపిక చేసే విధంగా హామీ ఇచ్చారు అని ఆయన గుర్తు చేశారు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు జిల్లా కలెక్టర్ ముంపు గ్రామాలలో రెవెన్యూ అధికారులు చే ఓ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన 674 మంది నిరుద్యోగులను ఉద్యోగాలకు అర్హులుగా గుర్తించడం జరిగింది, అనంతరం ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఓడిపోయి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఆశ చూపి నిరుద్యోగులను మోసం చేసిందని వారు విమర్శించారు, ముఖ్యమంత్రులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తాము ఎందుకు అమలు చేయాలని ధోరణితో వ్యవహరించి నీటి ముంపు నిరుద్యోగులకు ఐదేళ్లుగా అన్యాయం చేశారన్నారు, నిరుద్యోగులు ఉద్యోగాలకై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో మంత్రులను అడ్డుకోవడం జరిగిందని అప్పటికి స్పందించకపోవడంతో 104 రోజులు రిలే దీక్షలు చేపట్టి చివరికి హంద్రీనీవా లో దూకి ఆత్మహత్యలు చేసుకునేందుకు ప్రయత్నించడం జరిగిందని అయినా వైసీపీ ప్రభుత్వ స్పందించకపోగా సిపిఎం నాయకుల పై ప్రజాసంఘాల నాయకులు పై కేసులు నమోదు చేయడంతో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.యువ గళంపాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఎన్నికల ప్రచారంలో నందికొట్కూరు కు వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయినా శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగు ల రెండవ జాబితాలో ఉన్న 674 మందికి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అయినా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ జీవో 98 నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది వారు విమర్శించారు, ఎందరో నిరుద్యోగులు ఉద్యోగాలకై ఎదురుచూస్తూ మనోవేదనకు గురై పదుల సంఖ్యలో మరణించడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మరికొందరు ఉద్యోగ వయసు మించిపోయిందని నిరాశకు గురవుతున్నారు, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి బాధితులకు ఉద్యోగాలు కల్పించి వారిని ఆదుకోవాలని వారు కోరారు, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు ,ఈ సమావేశంలో శ్రీశైలం నీటి ముంపు నిరుద్యోగుల సంఘం నాయకులు, నారాయణరెడ్డి, నాగ శేష సేనా రెడ్డి ,దర్గయ్య, మక్బూల్ ,వెంకటేష్ ,ఎల్ల స్వామి ,బాలక ృష? ,క ృషా? రామారావు ,నారాయణ, విగ్నేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక శాస్త్రం పరీక్షకు 29 మంది విద్యార్థులు గైహాజరు

సి.బెళగల్ పల్లె వెలుగు.మే 26 సి.బెళగల్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సప్లిమెంటరీ సాంఘిక శాస్త్రం పరీక్షకు 29 మంది విద్యార్థులు గై హాజరయ్యారని ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు వెంకటరమణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 67 మంది విద్యార్థులు సాంఘిక శాస్త్రం పరీక్ష రాయాల్సి ఉండగా 50మంది విద్యార్థులు హాజరై 17మంది విద్యార్థులు గైహజరయ్యారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో 56మంది విద్యార్థులకు గాను 44 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 12 మంది విద్యార్థులు గైహాజరయ్యారని పరీక్షా కేంద్రాల నిర్వహకులు ధనుంజయ గౌడ్, వెంకటరమణ తెలిపారు.

# మంజూరైన బి.సి. రుణాలకు వెంటనే ప్రభుత్వం సబ్సిడి విడుదల చేయాలి

**మంజూరు కానీ రుణాలను వెంటనే మంజూరు చేయాలి**

**కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ధర్నా**

**అనంతరం గ్రీవెన్స్ లో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది**

కడప పల్లె వెలుగు. ప్రతినిధి మే 26 రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన బి.సి. రుణాలను వెంటనే ప్రభుత్వం లబ్ధిదారులకు సబ్సిడి విడుదల చేయాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ ఎస్టీ ఉమెన్ రైట్స్ వెలేరే ఫోరం కన్వీనర్ జెవి రమణ, మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ కారు ఆంజనేయులు, బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సగిలి గుర్రప్ప, సీనియర్ జర్నలిస్టు అంజి, హేతువాద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ఆర్ది రెడ్డి శివారెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం జిల్లా నాయకులు బాబు, శ్రీనివాసులు, ప్రవీణ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్ల్యూ రాము,బీసీ నాయకులు రసూల్, ఆర్ఎస్ఎఫ్ నాయకులు మనోజ్, నరేంద్ర, సాయి, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షులు పీవీ రమణ, నాయకులు వై మల్లేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పేద బి.సి. కులాల వారికి ప్రకటించిన సబ్సిడి రుణాలు బి.సి. జనాభాలకు తగినట్లు లేవు. ప్రకటించిన రుణాలు కొన్ని అయినా ఇంతవరకు మంజూరు అయిన రుణాలకు సబ్సిడి మంజూరు చేయాలని, మంజూరు కానీ రుణాలకు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా 30 వేలకు పైగ లబ్దిదారులు ఉన్నారు. కడప జిల్లాలో దాదాపుగా 1550 మంది లబ్ది



దారులు ఉన్నారు. గడిచిన రెండు నెలలు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు సబ్సిడీ రుణాలు మాంజూరు చేయకపోవడం వలన బడుగు బలహీన వర్గాల బి.సి.లు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ సబ్సిడీ రుణాలు మంజూరు అయితే వారి స్వశక్తితో జీవనోపాధిని కొనసాగించుకోవడానికి దోహదపడుతుందని కోటి ఆశలతో ఎదురు చుస్తున్నారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలను విడుదల చేయాలని కోరుతూ వెంటనే ఈ విషయాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేయాలని కోరుతున్నాము. సామాజిక అభినందనలతో... డి. ఎం. ఓబులేసు యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్

# కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధి మే 26 పల్లె వెలుగు. ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామ శివారులో వెలసిన శ్రీ సోముల కాళభైరవ కాళీమాత దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవం కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు. ఈ సందరరేగా అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికిన వేద పండితులు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు. ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు అందజేసి సన్మానం చేశారు. టిడిపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.





# ప్రొద్దుటూరులో ప్రభుత్వ మార్క్ లేని కూటమి సర్కార్.

ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ప్రతినిధి మే 26 పార్టీలను, వర్గాలను, వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి ప్రొద్దుటూరును అభివృద్ధి చేసుకుందాం – ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా. ప్రొద్దుటూరు తహసీల్దారు గారిని కలిసి ప్రొద్దుటూరులో ఉన్న ప్రధాన సమస్యల మీద వినతి పత్రం అందించిన ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా. ఈ సందర్భంగా నాలుగు ప్రధాన సమస్యలు వివరించి ప్రభుత్వానికి తెలియచేయాలని కోరారు. ఆగిపోయిన కూరగాయల మార్కెట్ పనులు ప్రారంభించాలని పాత పడిన మంచి నీటి పైప్ లైన్ మార్చాలని మురుగునీటి ప్రధాన కాలువలను ఆధూనికరించాలని కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించాలని లేఖ ద్వారా తహసీల్దారు గారికి అందించారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ప్రొద్దుటూరు లో ప్రభుత్వ మార్క్ లేని కూటమి సర్కార్.. వందేళ్ల చరిత్ర ఉన్న ప్రొద్దుటూరు పురపాలక సంఘం కానీ అభివృద్ధి సూన్యం.. కూటమి సర్కారులో అభివృద్ధి సంక్షేమం ఆమడ దూరంలో.. ప్రొద్దుటూరు అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి సర్కార్ బ్రేక్ పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులను ఆపేసిన కూటమి సర్కార్ ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఈ మార్కెట్ మీద ఆధార పడిఉన్న వారు వేలల్లో ఉన్నారు. మార్కెట్ వ్యాపారస్తుల పొట్టకొడుతున్న కూటమి సర్కార్ పట్టణ ప్రజలకు మంచి నీరు అందించే నూతన పైప్ లైన్ పనులను ఆపేసిన కూటమి సర్కార్. ప్రస్తుత పైప్ లైన్ 60 ఏళ్ళ ముందు వేసినవే. పాత పైప్ లైన్లు లీక్ అయ్యి అందులో మురుగు చేరే ప్రమాదం. ప్రజలకు తీవ్ర అనారోగ్యం కలిగే అవకాశం పారిశుద్య మురుగు నీటి ప్రధాన కాలువల ఆధునీకరణ పనులను ఆపేసిన కూటమి సర్కార్. వీధుల్లో ఉన్న కాలువల్లో మురుగు నీళ్లు ప్రవహించలేని పరిస్థితి. ప్రొద్దుటూరు అభివృద్ధి చెందాలంటే పారిశుద్యం అదుపులో ఉంచడం ఎంతో అవసరం. కడప స్టీల్ ప్లాంటు నిర్మిస్తామని, జిల్లా యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపిస్తామని యువతకు మరియు కడప ప్రజలకు మోసం చేసిన ప్రభుత్వాలు. కూటమి సర్కార్ ఏర్పడి సంవత్సరం అవుతున్న కనిపించని అంభివృధి మార్క్. ఏంఎల్ఏ టీడీపీ ప్రతినిధిగానే ఉన్నారు కానీ శాసనసభ్యుడి మార్క్ ఎక్కడ? సంవత్సర కాలంలో ఒక్క అభివృద్ధి



కార్యక్రమానికి శంకుస్థాపన చేసారా? ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చారా?సూపర్ సిక్స్ ప్రజలకు మోసం చేసారు..తల్లికి వందనం ఎప్పుడు ఇస్తారు?20 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారు నిరుద్యోగ యువతకు నిరీద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు?ప్రతి మహిళకు 15వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారు? వైకాపా తెదేపా రెండు పార్టీలు దొందు దొందేనని.. ప్రజలు ఈ విషయాన్నీ గమనించాలని.. రాబోవు రోజుల్లో ప్రొద్దుటూరును అభివృద్ధి చేసే నాయకుడికి ఎంచుకోవాలని కోరారు ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా.

# కడపలో జరిగే మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

**ఎమ్మెల్యేనంద్యాల వరదరాజులరెడ్డి**

ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ప్రతినిధి మే 26 కడప సమీపంలో జరిగే మహానాడు సభ ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగినది 27,28 తేదీలలో 30వేల మందికి పైగా ప్రజా ప్రతినిధులతో సభ నిర్వహించబడుతుంది 29వతేది 5లక్షల మందితో బహిరంగ సభ జరుగుతుంది మహానాడు అనంతరం కడప జిల్లాలో అన్ని నియోజవర్గాలలో అభివృద్ధి పనులపై జరిగిన మినీ మహానాడులో తీర్మానించిన పనులను ప్రారంభిస్తారు ప్రొద్దుటూరు నుండి 25వేల మందికి పైగా మహానాడు బహిరంగ సభకు వచ్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసాం. .! కడప జిల్లాలో జరిగే మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది. . సభ పర్యవేక్షణ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి నాయకులు బొగ్గుల సుబ్బారెడ్డి నల్లబోతుల నాగరాజు తలారీ



# మహానాడును విజయవంతం చేద్దాం

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**



ఆత్మకూరు మే 26 పల్లె వెలుగు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే మహానాడును విజయవంతం చేద్దామని శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం ఆత్మకూరు పట్టణంలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రత్యేక పరిశీలకుడు విజయనగరం జోన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ దన్ను దొర, పలువురు ముఖ్య నాయకులతో చర్చించారు. ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కడపలో జరిగే మహానాడుకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# హంద్రీనీవా ద్వారా మెట్ట భూములకు సాగు నీరు.. తాగునీరుకై ధర్నా




మిడుతూరు మే 26 ( పల్లె వెలుగు.)మిడుతూరు మండలంలోని మెట్ట భూములకు హంద్రీనీవా నుండి నీరు ఇవ్వాలని వామపక్ష పార్టీలైన యం సి పి ఐ (యు), సిపిఐయం ఎల్ లిబరేషన్,%జ్రూ×(మీూ%)న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో తహసిల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మండల తహసిల్దార్ శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా యం సిపిఐ(యు)జిల్లా కన్వీనర్ పాతకోటలాజరస్,సిపిఐ యం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ఎమ్మెల్యేను గెలిపిస్తే మిడుతూరు మండలానికి హంద్రీనీవా కాలువ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా సాగు,త్రాగు నీరు అందిస్తామని ఇచ్చిన హామీ సంవత్సరం గడుస్తున్న హామీ అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూ నీరు ఉన్న రైతుల పొలాల్లో పంటలు పండించుకునే పరిస్థితి లేదన్నారు. వెంటనే మిడుతూరు మండలంలోని మెట్ట భూములకు సాగునీరు ఇవ్వాలని లేని పక్షాన వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామని వారు అన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అలగనూరు రిజర్వాయర్ నిధులు కేటాయిస్తామని కూటమి ప్రభుత్వం నాయకులు ఆ వైపు నిధులు మంజూరు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యం సిపిఐ (యు) డివిజన్ కార్యదర్శులు పి.మర్రిస్వామి, లింగాల శ్రీనివాసులు డివిజన్ నాయకులు డక్కా కుమార్, సిపిఐ యం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు వేల్పుల ఏసన్న, టీ నర్సింహులు, లక్ష్మీదేవి, హెూలీ భాష, మార్తమ్మ, రైతులు పాల్గొన్నారు.

# కడుపునొప్పి బాధ తాళలేక యువతి ఆత్మహత్యాయత్నం చికిత్స పొందుతూ మృతి

రుద్రవరం ప్రతినిధి మే 26 పల్లె వెలుగు.): రుద్రవరం గ్రామానికి చెందిన జగదీశ్వరి (25) అనే వివాహిత విష ద్రావకం సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు ఎస్సై వరప్రసాద్ సోమవారం తెలిపారు. జగదీశ్వరి విష ద్రావకం తాగిన వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స ఫలించక మృతిచెందింది. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె . ఆమె భర్త ఉన్నారు. ఆమె తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ, శుభకార్యాలకు వెళ్లలేకపోవడంపై మనస్తాపానికి గురై ఈ నిర?యం తీసుకున్నట్లు ఆమె తండ్రి రంగయ్య ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేతజేసిన ఎమ్మెల్యే చరిత రెడ్డి..



పల్లె వెలుగు.గడివేము నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం దుర్వేసి గ్రామనికి చెందిన జింకల లక్ష్మీదేవి అనే లబ్ధిదారురాలికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయనిధి కింద మంజూరైన రూ.25,000 /- ల విలువైన చెక్కును ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారి చేతులమీదుగా,నియోజకవర్గం బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు అంగజాల కృష? యాదవ్‌లి గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంగజాల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు..

# బదిలీ అయిన అధికారికి ఘన సత్కారం...

ఆళ్లగడ్డ ప్రతినిధి మే 26 పల్లె వెలుగు. ఆళ్లగడ్డ జీవిత బీమా సంస్థ కార్యాలయంలో పరిపాలన అధికారిగా నాలుగు సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి బదిలీ అయిన అధికారి ఏవి సుబ్బారెడ్డి ని సోమవారం సాయంత్రం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏవో సుబ్బారెడ్డి ఆళ్లగడ్డ బ్రాంచ్ లో పనిచేసిన కాలంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందరరేగా అధికారులు సిబ్బంది ఏజెంట్లు ఏవో సుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఏ ఏ ఓ మురళీధర్ రావు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్ల సంఘం నాయకులు ఎస్వీ కృషా?రెడ్డి, నాగభూషణం శెట్టి, అక్షింతల శ్రీనివాసులు, జయసింహారెడ్డి, ఖాసిం, ఏజెంట్లు పాల్గొని ప్రసంగించారు.



# పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను సమర్ధవంతంగా పరిష్కరించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం:చీఫ్ బ్యూరో మే 26, పల్లె వెలుగు.** పిజిఆర్ యస్ అర్జీలకు నిరీ?త సమయంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు సోమవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశం మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలు పరిశీలించి నిరీ?త గడువులోగా అర్ధవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారునికి ఇంటికి వెళ్ళి స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపించినట్లు పిజిఆర్ యస్ కార్యక్రమంపై ప్రజలకు నమ్మకం, అధికారులపై గౌరవం కలుగుతుందని అన్నారు. పిజిఆర్ యస్ ద్వారా వచ్చిన అర్జీలను సమర్ధవంతంగా పరిష్కరించి నట్లయితే అదే ఫిర్యాదు మరల పిజిఆర్ యస్ కార్యక్రమంలో రాదని సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ రోజు పిజిఆర్ యస్ కార్యక్రమం ద్వారా 192 అర్జీలు అందాయి, వాటిలో కొన్ని ఇలా ఉన్నాయిలి. గణపవరం మండలంలి కొమ్మర్రు గ్రామ నివాసి. సత్తి సత్యనారాయణ రెడ్డి.ఇంటి ప్రక్కన చర్చి నుండి లౌడు స్పీకర్లు వలన చాలా ఇబ్బందులు కలుగు తున్నాయి. నా భార్యకు గుండె జబ్బు, నాకు షుగరు, బిపిలు ఉన్నాయి విచారించి సమస్యను పరిష్కారం చూపాలని కోరారుతాడేపల్లిగూడెం మండలంలి బంగారుగూడెం గ్రామ నివాసి. సి.హెచ్. వెంకటేశ్వర రావు. నాకు నాలుగు వేలు పెన్షన్ వస్తుంది. నాకు



పక్షవాతం వచ్చి మంచాన పడ్డాను. సదరన్ ద్వారా సర్టిఫికెటు జారీచేసి పెన్షన్ సొమ్ము పెంచాలని కోరారు.పోడూరు మండలంలి గుమ్ములూరు గ్రామ నివాసి. పెరిచర్ల రామక ృష?ం రాజు. మా స్థలంలో వ్యవసాయ మార్కెట్టు కమిటీ వారు రహదారి వేసినారు.నాకు నష్టపరిహారం ఇప్పించగలరని కోరాపత్రికా ప్రకటన. అత్తిలి మండలంలి కంచుమర్రు గ్రామ నివాసి. మల్లిడి తులసీదాసు రెడ్డి. ఆన్లైన్లో నా భూమి 15 సెంట్లు భూమి తక్కువ చూపెడుతుంది.సర్వే చేసి సరిహద్దు నిర?యించి 15 సెంట్లు భూమి తిరిగి వచ్చేలా చూడగలరు. పాలకోడేరు మండలంలి శృంగవ ృక్షం గ్రామ నివాసి. హెూతా శ్రీరామచంద్ర మూర్తి. మా గ్రామ రామాలయంలో అర్చకులుగా 25 ఏళ్ళుగా పనిచేస్తున్నాను.దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా జీతం వచ్చేలా సిఫార్సు చెయ్యగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవ ృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరినీ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**తాడిపత్రి, చీఫ్ బ్యూరో మే,26:పల్లె వెలుగు.** ప్రతి ఒక్కరినీ యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తాడిపత్రిలోని మున్సిపల్ కార్యాలయపు సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం ప్రారంభించడానికి ముందు జిల్లా కలెక్టర్ యోగాంధ్ర-2025 కార్యక్రమాల నిర్వహణపై జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నేడు తాడిపత్రి లోని బుగ్గ రామలింగేశ్వర ఆలయ సమీపంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమం చాలా చక్కగా జరిగిందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో చారిత్రాత్మక ప్రదేశాలైన గుత్తి కోట, తాడిపత్రి లోని చింతల శ్రీ వెంకట రమణ స్వామి ఆలయం వద్ద, అనంతపురంలోని శిల్పారామంలో మరింత పకడ్బందీగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈనెల 27వ తేదీ నుండి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల వివరాలను అధికారులకు వాట్సప్ గ్రూప్ ద్వారా తెలియజేయడం



జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలు నిర్వహించే కార్యక్రమాల ప్రదేశాలను ముందస్తుగా గుర్తించాలన్నారు. అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విరివిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, జి ఎస్ డబ్ల్యు ఎస్ ఇంచార్జ్ లు ఇంటింటి సర్వే చేపట్టేటప్పుడు విధిగా ప్రతి ఒక్కరిని యాప్ నందు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. జిల్లా స్థాయిలో యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నేటి నుంచి గ్రామస్థాయిలో యోగా పోటీలు ప్రారంభించాలన్నారు. రోజువారి కార్యక్రమాలను సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్చేయాలన్నారు .యోగా కార్యక్రమాల నిర్వహణలో పిఈటిలను కూడా భాగస్తులు చేయాలని సర్వ శిక్ష అభియాన్ ఏపిసి ని ఆదేశించారు.యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ను చేసుకోవాలన్నారు. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ యాప్ నందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్నివర్గాల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓఏ.మాలోల, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామక ృషా?రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, మల్లికార్జున, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ఎంపీడీవో ఫజిల్, తహశిల్దార్ రజాక్ వలి ,మున్సిపల్ కమిషనర్ శివరామక ృష? తదితరులు పాల్గొన్నారు.

# ఆవేదనను ఆలకించారు.. ట్రై సైకిళ్లు అందించారు..

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 26 పల్లె వెలుగు.** దివ్యాంగుల ఆవేదనను ఆలకించి ఆపై సత్వరం స్పందించి మూడు చక్రాల సైకిలును అందజేసి జీవిత మార్గానికి బాటవేసిన జిల్లా యంత్రాంగం.. ప్రతి సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించే కార్యక్రమమైన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) దివ్యాంగుల జీవన మార్గానికి బాటలు వేసింది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్లో ఒక కార్యక్రమాన్ని ముగించుకొని పర్యటనకు బయలుదేరుతున్న సమయంలో దివ్యాంగుణ్ని చూసి చలించి అతని వద్దకు వెళ్లి అర్జీని స్వీకరించి అదేరోజు బాధితునికి మూడు చక్రాల సైకిల్ను అందించిన వార్తా కథనాన్ని చూసి అదే పరిస్థితిలో ఉన్న మరికొందరు తమకు కూడా న్యాయం జరుగుతుందనే ఆశతో మే 12వ తేదీన జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో నగరంలోని 21వ డివిజన్కు చెందిన సింహాద్రి క్షీరవర్ధి, విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి చెందిన అన్నవరపు వరప్రసాద్లు తాము నిరుపేద కుటుంబాలకు చెందినవారమని ఎలాంటి జీవనాధారం లేదని, నడవలేని స్థితిలో ఉన్న తమకు మూడు చక్రాల సైకిళ్లను అందజేసి ఆదుకోవాలని తద్వారా ఏదో ఒక జీవన మార్గాన్ని వెతుక్కుంటామని అర్జీలను సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం దివ్యాంగుల అర్హతలను పరిశీలించి దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను సమకూర్చడంపై జిల్లా రెవెన్యూ అధికారి దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుల సహాయంతో సోమవారం కలెక్టరేట్లో ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందించారు. అతి తక్కువ సమయంలో తమకు ఉచితంగా వాహనాలు అందజేయడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.



**పీజీఆర్ఎస్ ద్వారా 167 అర్జీల స్వీకరణ:** సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 167 అర్జీలు స్వీకరించినట్లు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 65, పోలీస్ 30, ఎంఏయుడి 14, పంచాయతీరాజ్ 6, సర్వే 4, డిఆర్డిఏ 5, వైద్య ఆరోగ్యం 2, హౌసింగ్ 8, ఏపీసీపీడీసీఎల్ 2, డ్వామా 2 , జలవనరులు 2, బీసీ కార్పోరేషన్కు 7, ఎస్సీ కార్పొరేషన్ 1, వ్యవసాయం 2, గ్రామ, వార్డు సచివాలయాలు 3, ఉపాధి కల్పన 1, మార్కెటింగ్ 2, ఆర్డబ్ల్యూఎస్ 1, ఆర్ అండ్ బీ 3, నైపుణ్యాభివ ృద్ధి 1, సాంకేతిక విద్య 1, విభిన్న ప్రతిభావంతులు 1, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 3, బ్యాంకింగ్ 1 అర్జీలు ఉన్నాయన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ఆయా జిల్లా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా అర్జీదారులు సంత ృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# నేడు నరసాపురం వశిష్ట గోదావరి ఒడ్డున యోగా కార్యక్రమాలు

### యోగ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి. జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ...

**బీమవరం చీఫ్ బ్యూరో మే 26 పల్లె వెలుగు.** జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'యోగాంధ్ర 2025' అనే పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.

మే 21 నుండి జూన్ 21 వరకు ఒక నెల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో యోగా ప్రదర్శనలు, పోటీలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దీనిలో భాగంగా ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు మరియు చారిత్రక ప్రాంతాలలో ప్రత్యేక యోగా ప్రదర్శనలు నిర్వహించి, యోగాభ్యాసం పట్ల ప్రజలలో అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా మే 27న నరసాపురం వశిష్ట గోదావరి ఒడ్డున ఉదయం 6 గంటలకు యోగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, యోగా శిక్షకులు, వాలంటీర్లు, యోగాభ్యాసకులు, సాధారణ ప్రజలందరూ పాల్గొనవచ్చు అన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో థీమ్ ఆధారిత యోగా ప్రదర్శనలు, పోటీలు, సామూహిక యోగాభ్యాసం వంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మొదటి వారం మే 21 - 27 లో పశ్చిమ గోదావరి జిల్లాలో రేపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా మొత్తం ఐదు వారాలు పాటు షెడ్యూల్ ప్రకారం వారంలో ఒక రోజు పశ్చిమగోదావరి జిల్లాలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు, యోగా శిక్షకులు, వాలంటీర్లు, యోగాభ్యాసకులు, సాధారణ ప్రజలందరూ క్రియాశీలకంగా పాల్గొని యోగాంధ్ర 2025 ప్రచారాన్ని విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# నేస్తం సేవా సంస్థ" అధ్వర్యంలో చికెన్ బిర్యానీ పంపిణీ



**పల్లె వెలుగు. ప్రతినిధి మే 26** కడప జిల్లా, మైదుకూరు పట్టణం నందు నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో మే 26 వ తేది సోమవారం మధ్యాహ్నం సమాజ సేవకుడు నేస్తం సేవా సంస్థ సభ్యుడు వన్నెం పల్లె ఉపేంద్ర కుమార్ ధర్మపత్ని శ్రీమతి లక్ష్మి గారి 15 వ పెళ్లి రోజు సందరేగా చికెన్ బిర్యానీ ,స్వీట్స్ కోడి గుడ్లు తయారు చేసి పలు చోట్ల వున్న నిరాశ్రయులకు పొట్లాల రూపంలో మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మైదుకూరు నేస్తం సేవా సంస్థ సభ్యులు ఉపేంద్ర కుమార్,వెంకటేష్ ,నరేంద్ర, కుమార్ ,,కుమార్ పాల్గోన్నారు. మా అడ్రస్.. నేస్తం సేవా సంస్థ మైదుకూరు, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 516172 మా ఫోన్ నెంబర్లు.. 7780190069, 9440425613,9701125092

# మా భూమిని మాకు ఇప్పించండి దళితులు తహసిల్దార్ కు వినతి




**అమరాపురం పల్లె వెలుగు. మే 26:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని హేమావతి దళిత భూములను తమ గ్రామంలో అగ్రకులస్తులైన వారు భూమి 153-1 సర్వే నంబర్ నందు 5 -76 సెంట్లు భూమిని ఆన్లైన్ వన్ బి నందు చేర్చుకున్నారని ఆ భూమిలో గత 20 సంవత్సరాలుగా సాగులో మేము ఉన్నామని అందువల్ల సాగులో ఉన్న మాకు పట్టా ఇవ్వాలని, ఆ భూమిలో ఆ సర్వే నంబర్లపై ఉన్న వారిని తొలగించి మాకు న్యాయం చేయాలని తాసిల్దార్ లక్ష్మీనరసింహం కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బాధితులు లక్ష్మీదేవి, సిద్ధప్ప, మారక్క లు వినతి పత్రం తాసిల్దార్ అందించారు. తాసిల్దాస్ స్పందిస్తూ త్వరలోనే విచారణ చేపట్టి పై అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామని తాసిల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు.

# పెసరవాయి గ్రామంలో ఆలయ భూములు బహిరంగ వేలం పాట నిర్వహించిన ఆలయా అధికారులు..



**పల్లె వెలుగు. గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగలపెసరవాయి గ్రామంలో జరిగిన వేలం పాటలో హాజరైన రామసుబ్బయ్య.నాగప్రసాద్.గోపాలయ్య ఆధ్వర్యంలో పొలాలు కౌలుకు వేలంపాట సాగించారు

**శ్రీ చెన్నకేశవ స్వామి పొలం 25 ఎకరాల ఆరు సెంట్లు ఉండగా**

1. సర్వే నెంబర్ 635 లో 11ఎకరాల 42 సెంట్లు కైప మల్లేశ్వర్ రెడ్డి మూడు లక్షల 90 వేల రూపాయలు 2. 600 32 సర్వే నెంబర్లు 4 ఎకరాల 60 సెంట్లు కైప మల్లేశ్వర్ రెడ్డి ఒక లక్ష యాభై మూడు వేలు 3. సర్వేర్ నెంబర్ 636. 309. 9 ఎకరాల నాలుగు సెంట్లు నాగభూషణం ఆచారి 2 లక్షల 20,000

**శివాలయం గుడి 22. 41 సెంటు ఉండగా వేలంపాటలో** 1. సర్వే నెంబర్ 481/ఎ 11 ఎకరాల 34 సెంట్లు తూము బాలిష్ రెడ్డి 4 లక్షల 56 వేల రూపాయలు

2. సర్వేర్ నెంబర్ 780 /1 లో నాలుగు ఎకరాల 52 సెంట్లు వడ్డు క ృషా?రెడ్డి 40 వేల ఐదు వందల రూపాయలు 3. సర్వే నెంబర్ 481/2 లో ఆరు ఎకరాల 55 సెంట్లు టి.భగవాన్ అయ్యా రెండు లక్షల 60,500 రూపాయలు వేలంపాటలు జరగడం అయినయి ఈ కార్యక్రమంలో పెసర వాయి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఆలపాటి సురేష్ ను అభినందించిన రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి..

**ఏలూరు,చీఫ్ బ్యూరో మే 26 పల్లె వెలుగు.** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులైన ఆలపాటి సురేష్ ను రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఒక ప్రకటనలో తెలిపారు. ఆలపాటి సురేష్ నాయకత్వంలో జర్నలిస్టులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. సుదీరకాలంగా ఆయన జర్నలిజంలో కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా పరిష్కారం అయ్యేలా చేశారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.



# తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసి..







- యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం
- ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర
- 26 జిల్లాల్లో, 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రచార కార్యక్రమాలు
- కనీసం రెండు కోట్లమందికి యోగాను చేరువచేసేందుకు కృషి
- ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష?బాబు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్
- కార్యక్రమంలో భాగస్వాములైన అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 26 పల్లె వెలుగు.** శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి.. సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష?బాబు తెలిపారు. సోమవారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డులో ఆయుష్ శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో థీమ్ యోగా కార్యక్రమ ప్రారంభోత్సవం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష?బాబు, కమిషనర్ జి.వీరపాండ్యన్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ, ఎండీ గిరీష పీఎస్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు, నగర ప్రజలు పాల్గొని డా. రత్న ప్రియదర్శిని మార్గనిర్దేశనంతో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కృష?బాబు మాట్లాడుతూ మే 21న ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 26 రోజులపాటు 26 ఇతివృత్తాలతో థీమ్ యోగా కార్యక్రమాలు ప్రారంభమైనట్లు వివరించారు. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 104 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కనీసం రెండుకోట్ల మందికి యోగాలో ప్రవేశం కల్పించాలనే యోగాంధ్రను నిర్వహిస్తున్నామని, గ్రామ/వార్డు, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని.. రాష్ట్రస్థాయి విజేతలు జూన్ 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో గౌరవ ప్రధానితో ఇంటరాక్ట్ కానున్నారని స్పెషల్ సీఎస్ కృష?బాబు తెలిపారు.

ప్రత్యేక ట్రైనర్లతో జిల్లాలో కార్యక్రమాలు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయానికి ఏడుగురు చొప్పున దాదాపు దాదాపు అయిదువేల మంది ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. విజయవాడలో బీఆర్టీఎస్ రోడ్డును యోగా స్ట్రీట్‌గా గుర్తించి, ప్రతిరోజూ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామ ప్రదర్శన, మెడిటేషన్, యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే, యోగా క్విజ్, యోగా పోస్టర్, స్లోగన్ తదితరాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఇందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. యోగాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి: ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నట్లు ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన చేయించడం జరుగుతోందన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలు నేర్పిస్తున్నామన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువచేయడంలో సమష్టి భాగస్వామ్యం అవసరమని.. అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేద్దామని దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్టిస్టిక్ యోగాలో శిక్షణ ఇస్తూ, యోగాకు గుర్తింపు తెచ్చేందుకు కృషిచేస్తున్న ట్రైనర్ బి.శిరీష విద్యార్థుల కళాత్మక యోగా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డా. రామత్లేహి,

మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. రమేష్ కొల్లేటి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అమరావతి యోగా అసోసియేషన్, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, బ్రహ్మకుమారీలు భాగస్వాములయ్యారు.



## జూన్ 21 వరకు యోగేంద్ర కార్యక్రమాలు



**సి బెలగల్ పల్లె వెలుగు. మే 26** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2025 పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు మండలం గ్రామాలలో యోగా ప్రదర్శనలు, పోటీలు, శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని సోమవారం ఎంపీడీవో రాణెమ్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక యోగా ప్రదర్శలు నిర్వహించి ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహన పెంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు, మండల, గ్రామ స్థాయిల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. యోగా గురువులు, శిక్షకులు, వాలంటీర్లు, అభ్యాసకులు, సాధారణ ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకొని పాల్గనవచ్చని తెలిపారు. మండల స్థాయి శిక్షణ పొందుటకు సచివాలయ పరిధిలో 13 మంది చొప్పున శిక్షకులులను ఎంపిక చేసిన వారందరూ 27-05-2025 తేదీ నుండి 31- 05 -2025 తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సి.బెళగల్ రాయల్ భార్గవ్ స్కూల్ నందు శిక్షణ తీసుకుని శిక్షణ పొందిన వారందరూ గ్రామస్థాయిలో శిక్షణ ఏర్పాటు చేసి ప్రజలందరికీ అవగాహన కల్పించవలసిందిగా ఏంపిడిఓ రాణెమ్మ తెలియజేశారు

## చినుకొస్తే చాలు సంతలో చిత్తడి



**రుద్రవరం ప్రతినిధి మే 26 పల్లె వెలుగు.:** వేసవి కాలంలో అకాల వర్షం పడటంతో రుద్రవరం వారపు సంతలో పరిస్థితి కల్లోలంగా మారింది. సోమవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా సంత ప్రాంగణం అంతా బురద మయం అయిందని, కూరగాయలు కొనడానికి వచ్చిన ప్రజలు ఒక చేతిలో గొడుగు, మరో చేతిలో కూరగాయల సంచి పట్టుకుని ఎక్కడ జారి పడిపోతామో అనే భయంతో అడుగులు ముందుకు వేసుకుంటూ కూరగాయలు కొలవలసిన పరిస్థితి ఎదురైందని ప్రజలు వాపోయారు. ఇది వర్షాకాలం కాదన్న విషయాన్ని గుర్తు చేసుకుంటే, ఇప్పుడే ఈ స్థితి ఉంటే అసలైన వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని గ్రామీణ ప్రాంతాల ప్రజలు, వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ప్రజలను వారపు సంతలో బురద నుండి విముక్తులను చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.



## బయలు వీరభద్రస్వామివారి విశేషపూజ

**శ్రీశైలం మే 26 (పల్లె వెలుగు.** )మధ్యాహ్నానానికి అమావాస్య రావడంతో దేవస్థానం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను నిర్వహిస్తున్నది. ఈ సాయంకాలం పూజాదికాలు నిర్వహించబడుతాయి. ప్రతీ మంగళవారం, అమావాస్యరోజులలో ఈ విశేషార్చనను జరిపించడం జరుగుతోంది. కాగా అమావాస్య రోజున భక్తులు కూడా పరోక్షసేవగా ఈ అర్చనను జరిపించుకునే అవకాశం. కల్పించబడింది. ఈ రోజు పరోక్షసేవ ద్వారా 28 మంది భక్తులు ఈ విశేషపూజలను జరిపించుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా తమిళనాడు, కరా?టక, పశ్చిమబెంగాల్ తదితర ప్రదేశాల నుండి కూడా భక్తులు ఈ పూజలను జరిపించుకుంటున్నారు. కాగా ఈ పూజాదికాల కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను నిర్వహించబడుతుంది. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో వీరభద్రస్వామివారికి అభిషేకం జరిపించబడుతుంది. ఈ స్వామి ఆరాధన వలన గ్రహదోషాలు నివారించబడుతాయని, అరిష్టాలన్నీ తొలగి పోతాయని, ఎంతటి క్లిష్ట సమస్యలైనా పరిష్కరించబడతాయని, ప్రమాదాలు నివారించబడతాయని, సర్వకార్యానుకూలత లభిస్తుందని, అభీష్టాలు సిద్ధిస్తాయని పండితులు పేర్కొంటున్నారు. కాగా ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతుంది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించే అవకాశం కల్పించబడుతుంది.



## ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి ఈరలక్కప్పకు లేదు



### నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, జడ్పిటిసి స్వరక్కా నరసింహ మూర్తి

**అమరాపురం పల్లె వెలుగు. మే 26**: మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటం ఉండడం పై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తీవ్రస్థాయిలో ఖండించడం తెలిసిందే. అందులో భాగంగా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప శాసనసభ్యులు ఎమ్మెస్ రాజును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎమ్మెస్ రాజును ఉద్దేశించి వ్యాఖ్యానించడానికి ఆ స్థాయి లేదని ఘాటుగా ఖండించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయినా 10 నెలలోనే నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గత ఐదేళ్లపాటు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి వైకాపా అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ గా మిగిలిందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గం అభివృద్ధిలో వందల సంఖ్యలో కొత్త బోర్లు, గోకులం షెడ్లు, సీసీ రోడ్డులు, ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం రిలీఫ్ ఫండ్, పరిశ్రమల ఏర్పాటులో 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతూ, క్షేత్రస్థాయి నుండి పార్టీ అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని పునరేటించారు. జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి మాట్లాడుతూ మా నాయకుడు ఎమ్మెస్ రాజు చెత్త రాజకీయం చేస్తున్నారని ఆరోపించిన ఈరలక్కప్ప కు కనీసం నియోజకవర్గ రాజకీయాలపై అవగాహన లేదని, ఆయన రాజకీయమే ఓ చెత్త రాజకీయమని, గత ఐదేళ్లలో కానరాని ఈరల కప్ప ఉన్నట్టుండి ఎవరో దయదక్షిణాలతో నియోజకవర్గ సమన్వయకర్త గా వెలుగులోకి వచ్చారని ఆయన రాజకీయమే ఓ చెత్త రాజకీయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో గత ఐదేళ్లలో ఏం చేశారో ఈ పది నెలల్లో కూటమి ప్రభుత్వం తరఫున ఏం అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో బహిరంగ చర్చకు సిద్ధమా అని స్వారక్క నరసింహమూర్తి సవాల్ విరిసిరారు. అనంతరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప మాట్లాడుతూ జిల్లా జడ్పీ కార్యాలయం నందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ఒక మహిళ నేతను కించ పరుస్తూ కానీ, పేరును వాడుతూ గానీ, అసలు బోయ కులస్తుల పేరు ఎత్తుతూ మాట్లాడలేదని, అది గుర్తించుకోవాలని కేవలం మా నాయకుడు ముఖ్యమంత్రి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటం ఏర్పాటు చేయాలని అధికారులను నిలదీశారే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళా నేతను కించపరుస్తూ మాట్లాడలేదని ఈ విషయాన్ని గుర్తించుకోవాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప ఖండించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ బిజెపి హనుమంతరాయప్ప, నిద్ర గట్ట సర్పంచ్ రాధమ్మ లోకేష్, మాజీ సర్పంచ్ శకనప్ప, బిజెపి మండల మోర్చా అధ్యక్షుడు హేమావతి రాజు, తెదేపా నాయకులు గౌడ్ రంగప్ప, ఎర్రగుంటప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి ఈరలక్కప్పకు లేదు

### నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, జడ్పిటిసి స్వరక్కా నరసింహ మూర్తి

**అమరాపురం పల్లె వెలుగు. మే 26:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటం ఉండడం పై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తీవ్రస్థాయిలో ఖండించడం తెలిసిందే. అందులో భాగంగా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప శాసనసభ్యులు ఎమ్మెస్ రాజును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఎమ్మెస్ రాజును ఉద్దేశించి వ్యాఖ్యానించడానికి ఆ స్థాయి లేదని ఘాటుగా ఖండించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయినా 10 నెలలోనే నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గత ఐదేళ్లపాటు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి వైకాపా అవినీతి పాలనకు కేరాఫ్ అడ్రస్ గా మిగిలిందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గం అభివృద్ధిలో వందల సంఖ్యలో కొత్త బోర్లు, గోకులం షెడ్లు, సీసీ రోడ్డులు,



ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలు, సీఎం రిలీఫ్ ఫండ్, పరిశ్రమల ఏర్పాటులో 3000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతూ, క్షేత్రస్థాయి నుండి పార్టీ అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని పునరేటించారు. జడ్పిటిసి స్వరక్క నరసింహమూర్తి మాట్లాడుతూ మా నాయకుడు ఎమ్మెస్ రాజు చెత్త రాజకీయం చేస్తున్నారని ఆరోపించిన ఈరలక్కప్ప కు కనీసం నియోజకవర్గ రాజకీయాలపై అవగాహన లేదని, ఆయన రాజకీయమే ఓ చెత్త రాజకీయమని, గత ఐదేళ్లలో కానరాని ఈరల కప్ప ఉన్నట్టుండి ఎవరో దయదక్షిణాలతో నియోజకవర్గ సమన్వయకర్త గా వెలుగులోకి వచ్చారని ఆయన రాజకీయమే ఓ చెత్త రాజకీయమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో గత ఐదేళ్లలో ఏం చేశారో ఈ పది నెలల్లో కూటమి ప్రభుత్వం తరఫున ఏం అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో బహిరంగ చర్చకు సిద్ధమా అని స్వారక్క నరసింహమూర్తి సవాల్ విరిసిరారు. అనంతరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప మాట్లాడుతూ జిల్లా జడ్పీ కార్యాలయం నందు జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ఒక మహిళ నేతను కించ పరుస్తూ కానీ, పేరును వాడుతూ గానీ, అసలు బోయ కులస్తుల పేరు ఎత్తుతూ మాట్లాడలేదని, అది గుర్తించుకోవాలని కేవలం మా నాయకుడు ముఖ్యమంత్రి ప్రభుత్వం అధినేత నారా చంద్రబాబు నాయుడు చిత్రపటం ఏర్పాటు చేయాలని అధికారులను నిలదీశారే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళా నేతను కించపరుస్తూ మాట్లాడలేదని ఈ విషయాన్ని గుర్తించుకోవాలని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప ఖండించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ బిజెపి హనుమంతరాయప్ప, నిద్ర గట్ట సర్పంచ్ రాధమ్మ లోకేష్, మాజీ సర్పంచ్ శకనప్ప, బిజెపి మండల మోర్చా అధ్యక్షుడు హేమావతి రాజు, తెదేపా నాయకులు గౌడ్ రంగప్ప, ఎర్రగుంటప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగశిక్షణా కార్యక్రమం





## యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానంలో యోగశిక్షణ

శ్రీశైలం మే26 పల్లె వెలుగు ) మే 31వ తేదీన ప్రధానాలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద యోగా కార్యక్రమం. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవం నిర్వహణ రాష్ట్రప్రభుత్వం యోగ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చిందని, ఈ మేరకు యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 22 వతేదీన జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారిగారు యోగ నిర్వహణపై వీడియో కానారేన్సు ద్వారా జరిపిన సమీక్షా సమావేశంలో ఆదేశించినట్లుగా ఆయా కార్యక్రమ నిర్వహణకు అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. కాగా నంద్యాల జిల్లాలలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేకంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ కార్యక్రమములో భాగంగా ఈ నెల 31వ తేదీన గంగాధరమండపంవద్ద ప్రత్యేక యోగ కార్యక్రమం నిర్వహించబడుతోంది.

అదేవిధంగా జూన్ 21వ తేదీన కూడా గంగాధరమండపం వద్దనే అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడుతోంది. ఈ రెండు కార్యక్రమాలకు సంబంధించి సిబ్బందికి మరియు స్థానికులకు దేవస్థానం యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఈ నెల 24వ తేదీన ప్రారంభమైన యోగ శిక్షణ కార్యక్రమాలు జూన్ 20వ తేదీ వరకు కూడా కొనసాగుతాయి. ప్రతీరోజు ఉదయం గం. 7.00ల నుంచి గం. 8.00ల వరకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యోగా నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో యోగా సంబంధి అంశాలను వివరిస్తున్నారు. కాగా (26.05.2025) జరిగిన శిక్షణా కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ మన భారతదేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుంచి అభివృద్ధి చెందిన పలు శాస్త్రాలలో యోగ శాస్త్రం ఒకటి అని అన్నారు. యోగా మనసుకు శాంతిని, విశ్రాంతిని ఇవ్వగలుగుతుం దన్నారు. ఈ యోగా అనేది అటు మనసుతో పాటు ఇటు శరీరానికి కూడా సంబంధించిందన్నారు. కాబట్టి మనిషి తన శరీరాన్ని సాధనగా చేసుకుని మనసును మార్గంగా చేసుకుని చేసే అదుతేమైన ఆధ్యాత్మికయాత్రగా ఈ యోగాలో పేర్కొనవచ్చునని అన్నారు. ఈ ఆధ్యాత్మికగమనంలో ఆరోగ్యం, ఆనందం, ఆయువు, ఉపవుత్పత్తులుగా లభిస్తాయన్నారు. తరువాత కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యోగా శిక్షకులు, యోగాచార్య, గంధవళ్ల బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలు వారు అందరిచేత, యోగాసనాలు చేయించారు. ఈ సందరరేగా వారు ప్రతీ ఆసనానికి కూడా వివరణ ఇస్తూ, యోగాపరమైన అంశాలను అధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం, ముద్రలు మొదలైనవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ కూడా యోగసాధన ద్వారా పొందవచ్చునని అన్నారు. కార్యక్రమములో వీరు తాడాసనము, వ ృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన పలు యోగాసనాలను వేయించారు.

యోగాసనాలకు ముందు సూక్ష్మవ్యాయమం చేయించబడింది. అదేవిధంగా యోగాసనాల తరువాత ప్రాణాయామం చేయించబడింది. దేవస్థాన పలు శాఖల అధికారులు, పలువిభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, స్థానికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.






## కోదండరాముని దర్శించుకున్న మంత్రి అచ్చం నాయుడు



ఒంటిమిట్ట పల్లె వెలుగు మే 26: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు సోమవారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా మంత్రిని స్వాగతించి, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను ఆయనకు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట రామాలయం ఎంతో పవిత్రమైనది. రామనవమి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారు. ఇలాంటి దివ్యక్షేత్రాన్ని సందర్శించడం అద ృష్టంగా భావిస్తున్నాను," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వెంకటరమణమ్మ, జాయింట్ డైరెక్టర్ డా. శారద, అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఉమా, డా. స్వాతి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, సిద్ధవటం మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరి, మండల నాయకులు దున్నూతల రఘురామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దిలీప్ కుమార్, పసుపులేటి వెంకటరమణ, సన్నీ, వినోద్ రెడ్డి, నవీన్ కుమార్, రోశయ్య, మల్లిఖార్జున ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి గా రామన్న



బనగానపల్లె మే 26 పల్లె వెలుగు అవుకు పట్టణానికి చెందిన కునుకుంట్ల రామన్న ను వైయస్సార్ సీపీ పార్టీ రాష్ట్ర స్టేట్ పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి గా కునుకుంట్ల రామన్నను నియామించిన సందరరేగా వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ పదవి అందించడానికి సహకరించిన బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి కి రామన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సోమవారం అయన స్వగృహం లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సిసిఆర్ సి కార్డుల లక్ష్యాన్ని సాధిస్తాం..

### అన్నదాత సుఖీభవ పదకం కింద 4,03,093 రికార్డులు పరిశీలన లక్ష్యంకాగా ఇంతవరకు 3,60,731 రైతుల వివరాలు పరిశీలన.. వ్యవసాయశాఖ, రెవిన్యూ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వి

ఏలూరుచీఫ్ బ్యూరో,మే,26:పల్లె వెలుగు జిల్లాలో పంట సాగుదారు హక్కుల పత్రం(సిసిఆర్ సి), అన్నదాత సుఖీభవ పథకాల నిర్ధేశించిన లక్ష్యాలను నిర్ధిష్ట సమయంలో సాధిస్తూ జిల్లాని ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయశాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఆర్ సి కార్డులు, అన్నదాత సుఖీభవ పధకాలపై సమీక్షించారు. ఈ పధకాల నిర్ధేశించిన లక్ష్యాల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల గుర్తింపు, నమోదులో ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని పరిష్కరించుకుని నిర్ధేశించిన లక్ష్యాలు సాధించేందుకు తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో 75 వేల సిసిఆర్ సి కార్డులు మంజూరు లక్ష్యంగా నిర్దేశించారన్నారు. వాటిని నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పదకం



కింద 4,03,093 రికార్డులు పరిశీలన లక్ష్యంకాగా ఇంతవరకు 3,60,731 రైతుల వివరాలు పరిశీలన పూర్తయిందన్నారు. లక్ష్యసాధనకు సంబంధిత శాఖలకు దిశా నిర్దేశం చేస్తూ సమన్వయంతో లక్ష్యాలు సాధిస్తామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల పాలసీల సేకరణ లక్ష్యం ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ అంబరాన్నంటీన సంబరాలు




ఆళ్లగడ్డ ప్రతినిధి మే 26పల్లె వెలుగు భారతీయ జీవిత బీమా సంస్థ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం పట్ల ఆళ్లగడ్డ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ బి వి ఎస్ ఎల్ శ్రీనివాసులు సంస్థలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది, ఏజెంట్లు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సోమవారం ఆళ్లగడ్డలోని ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈఏ డాది జనవరి 20 న సెంట్రల్ ఆఫీస్ పిలుపుమేరకు ఒకేరోజు సంస్థలో పనిచేసే ఏజెంట్లు అందరూ కలిసి 5,88,107 పాలసీలను సేకరించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం ఎంత గర్వకారణంగా ఉందన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మళ్లీ వచ్చే బిగ్ బిలియన్ డే రోజున ఒకేరోజు పది లక్షల పాలసీల సేకరణ లక్ష్యంగా మరో మారు రికార్డును బద్దలు కొట్టాలని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ పరిపాలన అధికారులు సుబ్బారెడ్డి, మురళీధర్ మురళీధర రావు , వికాస అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నైరుతి పలకరించే...!!

ఎండిన భూమాతను చల్లపరిచేందుకు మండించిన సూర్యున్ని మేఘం చుట్టుముట్టి అలసిన ఎన్నో హ ృదయాలకు దాహాన్ని తీర్చేందుకు నైరుతి పలకరించే... వేడికి కందిన నేలకు ఔషధంలా ఉక్కపోతకు ఉడికిన మనిషికి చల్లదనంలా చినుకు చినుకు మాట్లాడుతున్నట్లుగా పసి హృదయంలా మబ్బులు పలకరించే... ఎండిన మట్టిని పరమాన్నంగా మార్చుటకు ఏరువాక వచ్చి వసంతం తెచ్చే జీవుల మనుగడ పునర్జీవం పోయుటకు ఆహారాన్ని వండేందుకు నింగి పలకరించే... ఆవిరైన నీరు ఆకాశపు కుండను నింపి మండే నేలను మురిపించేందుకు వ్యాపించే వేడిగాలుల పెత్తనాన్ని హరించి వేసేందుకు చల్లని కబురులు తో నైరుతి పలకరించే... మండిన భానుని జలఖడ్గం నివారించే నేలలో దాగిన విత్తును ఆశీర్వదించే ప్రకృతినంతా సస్యశ్యామలం చేసేందుకు వర్షపు చినుకులు సవ్వడితో పలకరించే.. సేదతీరుతున్న రైతన్నను మేల్కొల్పి నేలమ్మ పెదవులను నాగలితో మాట్లాడించి ముద్దుల బంగారపు ఫలాల అందించేందుకు కర్తవ్యాన్ని బోధించేందుకు పలకరించే.. ఎండిన మట్టికి వసంతపు స్నానం మండిన మనిషికి చల్లని కబురు నింగి అంతా వ్యాపించిన నైరుతి సందేశం చినుకుల రూపంలో పరవశించి పలకరించే..



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు.

### కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీఫ్ బ్యూరో మే 26పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 37 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా పది మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునిక ృష?, కార్పొరేటర్లు శైలజ, నరసింహ ఆచారి, నరేంద్ర లు కమిషనర్ ను కోరారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నెహ్రూవీధిలో ఇంటి కొళాయి తొలగించినా బిల్లు వస్తోంది పరిష్కరించాలని, వైఎస్ఆర్ మార్గ్ లో టిడిఆర్ బాండ్ ఇప్పించాలని, శ్రీకృష? నగర్ లో చర్చి నుండి వచ్చే శబ్దాల వలన ఇబ్బందులు పడుతున్నాము పరిష్కరించాలని, రాఘవేంద్ర నగర్ నందు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, రవీంద్ర నగర్ , వెంకటేశ్వర కాలని నందు సిసి రోడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని, జగనన్న కాలనీలో తనకు ఇచ్చిన స్థలం రాళ్ళ మధ్యలో ఉంది వేరొక చోట ఇప్పించాలని, మధురానగరిలో కొద్దిపాటి వర్షానికే నీరు చేరుతున్నాయి పరిష్కరించాలని, కోరమేనుగుంటలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, చంద్రశేఖర్ కాలనిలో యు డి ఎస్ ఓవర్ఫ్లో అవుతున్నది అరికట్టాలని, చెన్నారెడ్డి కాలనిలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని, సాయి విష? లే ఔట్ లో ఆక్రమణలు నివారించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, ఫైర్ డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



## ప్రతిష్టా పూజా కార్యక్రమాలు ప్రారంభం. పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే.

పల్లె వెలుగు వెలుగోడు : మండలంలోని గుంతకంధాల గ్రామంలో శ్రీ గోపాలస్వామి గుడి ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సోమవారము ప్రతిష్ట మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవాచనం, సంకల్పము , యాగశాల ప్రవేశము, గోపూజ , మండల పడిపూజ, ద్వారా తోరణా పూజ , దీక్ష వస్త్రధారణ , ఆచార్యాది రుత్వింగ సవరణ నవగ్రహ కలిశ స్థాపనం ,మొదలగు క్రతులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీశైలం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వికరించారు.



# యోగాంధ్ర క్యాంపెయిన్ ప్రారంభం

**- రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి యోగా పోటీలు**
**కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 26 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ యోగా పోటీ ప్రణాళిక ప్రకారం నగరపాలక సంస్థ , జిల్లా, రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలు నిర్వహించబడతాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు పౌరులు ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించేందుకు ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలు మే 26 నుంచి జూన్ 18 వ తేదీ వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఇందులో వ్యక్తిగత, గ్రూప్ ప్రదర్శనలు, సాంస్క ృతిక కార్యక్రమాలు మరియు జ్ఞానపరమైన పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు.

**పోటీల స్థాయులు తేదీలు**

1. వార్డు స్థాయి: మే 26 మే 30, 2025

థీమ్: ప్రతి ఒక్కరికీ యోగా గ్రామస్థాయి ఆరోగ్యమేలనం 2. నగర స్థాయి: జూన్ జూన్ 7, 2025 **థీమ్:** యోగా ద్వారా ఐక్యత సమాజాలను కలపడం 3. జిల్లా స్థాయి: జూన్ 9 జూన్ 14, 2025 **థీమ్:** యోగా యువత ఆరోగ్య భవిష్యత్ నిర్మాణం

4. రాష్ట్ర స్థాయి గ్రాండ్ ఫినాలే: జూన్ 16 %--% జూన్ 18, 2025 థీమ్: యోగంధ్ర %--% ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ యోగా ప్రదర్శన

**పోటీల తేదీలు.** జూనియర్స్(10 నుండి 18 సంవత్సరాల వయస్సు) 26 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్ర 6గంటల వరకు సోలో యోగా, అసనాస్, సూర్య నమస్కారం, ప్రాణాయామం, ధ్యానం. మిడిల్ ఏజ్ (19 నుండి 35 వయస్సు), సీనియర్స్ (35 సంవత్సరాల పైబడిన వారు. )

27 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు సోలో యోగా, అసనాస్, సూర్య నమస్కారం, ప్రాణాయామం, ధ్యానం.

జూనియర్స్, యంగ్, సీనియర్స్ 28, 29 తేదీల్లో ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు యోగా, యోగా సాంగ్స్, పెయింటింగ్, యోగా స్కిట్, రోల్ ప్లే.

జూనియర్స్, యంగ్, సీనియర్స్ 30 వ తేదీ ఉదయం 7.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు యోగా క్విజ్, పోస్టర్, స్లోగన్, షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పై పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలను ఆయా వార్డుల్లో నిర్వహిస్తారని తెలిపారు.

**నిర్వహణ విధానం** సచివాలయ, నగర మరియు జిల్లా స్థాయిల్లో కమిటీలను ఏర్పరచి పోటీలు నిర్వహించబడతాయి. పాల్గొనదలచిన వారు సచివాలయ కార్యదర్శి, నగరపాలక సంస్థ మరియు జిల్లా స్థాయి నోడల్ అధికారుల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించాలి. ప్రతి స్థాయిలో పద్ధతి, న్యాయత, భద్రత, ప్రామాణికతకు అధిక ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. అవసరమైన మౌలిక సదుపాయాలు అందించబడతాయి. సిస్టం, నీరు, హక్సారులు మొదలైనవి). నగరపాలక స్థాయి విజేతలు జిల్లాకు, జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి ఫినాలేకు ఎంపికవుతారు. ఇందులో పోటీ న్యాయనిరే?తలదే తుది నిర?యం. యోగాంధ్ర క్యాంపెయిన్ ద్వారా యువతకు ఆరోగ్యాన్ని, సాంస్క ృతిక మౌలిక విలువలను బోధించడమే లక్ష్యం. ఇది ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఒక పునాది వేస్తుంది. మరింత సమాచారం కొరకు సచివాలయ కార్యదర్శిని లేదా నగరపాలక అధికారిని సంప్రదించాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం !



**వైఎస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో , మే 26 పల్లె వెలుగు** : జిల్లాలో మూడు రోజులపాటు జరగనున్న మహా నాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి సాయంత్రం 7:35 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలి కారు. కడప విమానాశ్రయంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు, పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లాకలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లు ముఖ్యమంత్రికి..పుష్పగుచ్ఛంఅందజేసిస్వాగతంపలికారు. అనం తరం మహానాడు ప్రాంగణానికి సాయంత్రం 7.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.



# యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి..



**చారిత్రక ప్రదేశాల్లో యోగా శిబిరాలు..**
**మంగళవారం వెయ్యిమందితో భారీ ర్యాలీ..**
**జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..**

**ఏలూరు చీఫ్ బ్యూరో ,మే,26: పల్లె వెలుగు** యోగాను విస్త ృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్దానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం నుంచి మండలాల్లో యోగాభ్యాస కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. జిల్లాలోని 4 చారిత్రక ప్రదేశాల్లో యోగా శిబిరాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. మే 29వ తేదీన ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో హరిత హోటల్ వద్ద, జూన్ 5వ తేదీన పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద, జూన్ 11వ తేదీన జంగారెడ్డిగూడెం గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి దేవాలయం వద్ద, జూన్ 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద, యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి కేంద్రానికి యోగాభ్యాసకులు హాజరయ్యేలా ఆయా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు ఏలూరు ఇండోర్ స్టేడియం నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు,తిరిగి కొత్త బస్టాండ్ వరకు వెయ్యి మందితో సామూహిక యోగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఒ కె. భీమేశ్వరరావు, నగరపాలక సంస్థ కమీషనరు ఎ. భానుప్రతాప్, ఆయూష్ ఆర్ డిడి లక్ష్మీసుభద్ర, డిఇఓ కె. వెంకటలక్ష్మమ్మ, పర్యాటక శాఖ మేనేజరు పట్టాభి, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి ఎన్. జితేంద్ర తదితరులు పాల్గొన్నారు



## సి. పి. నగర్ మసీద్ లైన్ గాడంధకారం



**పల్లె వెలుగు వెలుగోడు:** గ్రామ పంచాయతీ లైనమెన్ వీధి లైట్ల ను మూడు రోజులుగా వెలిగించక గాడంధకారం లో ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. పాములు, కుక్కలు ఎక్కువ గా తిరిగే ఈ కాలనీ లో ఏదయినా జరిగితే ఎవరు బాధ్యులు అని కాలనీవాసులు ప్రశ్నిస్తూ. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కడపమహానాడు సమీక్షలో పాల్గొన్న మహిళామంత్రులు



**కడప చీఫ్ బ్యూరో మే 26పల్లె వెలుగు** కడపలో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న మహిళా మంత్రులు వంగల పూడిఅనిత,గుమ్మిడి సంధ్యారాణి, సంజీవ రెడ్డి గారి సవిత ఈ నెల 27, 28, 29వ తేదీల్లో జరగనున్న మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు.



# యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే ఆరోగ్యానికి బాట..





**టిటిడిసిలో రెవిన్యూ ఉద్యోగుల యోగాభ్యాసం..**
**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే,26: పల్లె వెలుగు** యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక టిటిడిసిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల వారీ ఉద్యోగుల యోగాభ్యాస కార్యక్రమం కింద సోమవారం రెవిన్యూ ఉద్యోగుల యోగాభ్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాను క్రమం తప్పకుండా సాధనచేయడం వల్ల హ ృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం, రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. ఉద్యోగులు యోగాను సాధనచేస్తూ వత్తిడిని నియంత్రించుకోవచ్చన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులకు యోగాపై అవగాహన కలిగించేందుకు జూన్ 20 వ తేదీవరకు యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు రెవిన్యూ డిపార్ట్ మెంట్, ఈనెల 28వ తేదీన డిఆర్డిఏ, 29న ఎపిఇపిడిసిఎల్, 30వ తేదీన డ్వామా, 31న ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, జూన్, 2వ తేదీన ఎక్సైజ్, 3వ తేదీన బ్యాంకింగ్, 4న ఉద్యానవన, 5న హౌసింగ్, 6న ఇరిగేషన్, 7న వైద్యఆరోగ్యశాఖ, 9వ తేదీన మెప్మా, 10న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, 11న పంచాయితీరాజ్, 12న జైళ్ళశాఖ, 13న సోషల్ వెల్ఫేర్, 14న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్, 16న్ ఐసిడిఎస్, 17న జిల్లా ప్రజా పరిషత్, 18న సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, 19న స్కిల్ డెవలప్ మెంట్, జూన్ 20వ తేదీన పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులతో యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహించబడ తాయన్నారు. అదే విధంగా జిల్లా స్పోర్ట్స్ అధికారి ఆధ్వర్యంలో, మండలస్థాయిలో తహాశీల్దార్లు, యంపిడివోల ఆధ్వర్యంలో, మండల ప్రధాన కేంద్రంలో యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, ఏలూరు, పెదపాడు తహాశీల్దార్లు జి.వి. శేషగిరి, క ృష?జ్యోతి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు

## పబ్లిక్ ప్లేస్ లో రౌడీషీటర్ అనుచరుల కు 3అర్డ్ డిగ్రీ పనిష్మెంట్



**తేనాలి గుంటూరు జిల్లా మే 26 పల్లె వెలుగు ప్రతి నిధి** తెనాలిలో కానిస్టేబుల్ పై దాడి చేసిన రౌడీషీటర్ అనుచరులకు అరికాలి కోటింగ్ ఇచ్చిన పోలీసులు. నెల రోజులక్రితం ఐతానగర్ లో కానిస్టేబుల్ చిరంజీవిపై గంజాయి మత్తులో దాడిచేసిన రౌడీషీటర్ లడ్డూ అనుచరులు విక్టర్, బాబూలాల్, రాకేష్. కానిస్టేబుల్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన తెనాలి టూ టౌన్ పోలీసులు. నిందితులను ఐతానగర్ తీసుకెళ్లి నడిరోడ్డుపై అరికాలి కోటింగ్ ఇచ్చిన పోలీసులు.

# ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు..

**మోసాలకు గురి కావద్దు..**
**పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి..**
**పిజిఆర్ఎస్ లో 267 అర్జీలు రాక..**



**ఏలూరుచీఫ్ బ్యూరో,మే,26: పల్లె వెలుగు** ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడేవారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హితవు పలికారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 267 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ ప్రతిభావంతులు, దివ్యాంగులు వద్దకు వేదిక పైనుంచి కిందికి వచ్చి కలెక్టర్ వెట్రిసెల్వి అర్జీలు స్వీకరించి, వారి సావధానంగా విని వాటి పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఆర్డీఏ పీడీ అర్.విజయరాజు,ఎస్ సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, దేవకిదేవి,శ్రీనివాస్ రెడ్డి, వినతులు స్వీకరించారు. ఈ సందరరేగా కామవరపుకోట మండలం రామన్నపాలెంకు చెందిన వ్యక్తి అంగన్ వాడీ సూపర్ వైజర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 3 లక్షలు తీసుకోవడం జరిగిందని, నేటి వరకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈ విషయంలో న్యాయం చేయాలని టి.నర్సాపురం మండలం బొర్రంపాలెంకు చెందిన తోట రమేష్ అర్జీనిచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పందిస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడే వారిపై అప్రమత్తంగా ఉండాలని, అటువంటివారి ప్రలోభాలకు గురై మోసాలకు గురికావద్దని ప్రజలకు హితవు పలికారు. ఇటువంటి మోసాలకు పాల్పడే వారిపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. అధికారులు ప్రత్యేక ద ృష్టిసారించి అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

**అందిన అర్జీల్లో కొన్ని..** ఆగిరిపల్లి మండలం తాడేపల్లికి చెందిన కందుల వెంకటేశ్వరమ్మ అర్జీనిస్తూ తమ భూమిలోగల ఆక్రమణలు తొలగించేందుకు భూమిని సర్వేచేసి అప్పగించాలని కోరారు. భీమడోలు మండలంకు చెందిన కె. ప్రసన్న కుమారి అర్జీనిస్తూ భీమడోలు గ్రామంలో తమ భూమిని 22ఎ జాబితా నుండి తొలగించవలసిందిగా కోరారు. కామవరపుకోటకు చెందిన ఉప్పలపాటి ఝాన్సీరాణి అర్జీనిస్తూ కూనలమ్మకుంట చెరువు ఆక్రమణకు గురైయిందని, సదరు ఆక్రమణలు తొలగించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఏలూరు వంగాయగూడెంకు చెందిన మణిరాజు అర్జీనిస్తూ వంగాయగూడెం అంబేద్కర్ సెంటర్ నుంచి కొత్తూరుకు వెళ్లేరోడ్డు పాడైపోయిందని, సదరు రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లింగపాలెం మండలం సింగగూడెం కు చెందిన ఎస్. రాజు అర్జీనిస్తూ కిడ్నీవ్యాధితో బాధపడుతున్నానని, అయితే రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు లేనందున డయాలసిస్ చేసుకునేందుకు ఇబ్బందిగా ఉందని, ఈ ద ృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిసి చికిత్స పొందేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెదవేగి మండలం ఆసన్నగూడెంకు చెందిన పొన్నూరి లింగమ్మ అర్జీనిస్తూ తమ భూమి ఆన్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు



# ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు గంటన్నర ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
**కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు :**
**912110053, 9121100515.**

కడప, చీఫ్ బ్యూరో మే 26 :పల్లె వెలుగు జిల్లాలో "మహానాడు" సభా కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాన్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ నెల 27న ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు జిల్లా కేంద్రం సమీపంలోని పబ్బాపురంలో "మహానాడు" కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ (కెఓఆర్ఎం) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %డ% సైన్సెస్, కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు కెఎల్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ కళాశాలల్లో ఏపి ఈఏపిసెట్-2025 పరీక్షలు జరుగనున్నాయి. "మహానాడు" నిర్వహించే వేదికకు సమీపంలో ఈ పరీక్షా కేంద్రాలు ఉన్నందున ... ఈఏపిసెట్-2025 పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేసింది. అయితే పరీక్ష రాసే విద్యార్థులు ముందు జాగ్రత్తగా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ ఏదైనా ట్రాఫిక్ సమస్యలు ఎదురైతే.. జిల్లా పోలీసు యంత్రాంగం వారు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్లు : 9121100531(కమాండ్ కంట్రోల్), 9121100515 (ఎస్డీపివో కడప) కు కాల్ చేసి వారి సహాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు పరీక్షా కేంద్రాలలో ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు



నిర్వహించనున్న ద ృష్ట్యా సంబంధిత పరీక్షా కేంద్రాలు కేటాయించబడిన విద్యార్థులు ఏవిధమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కోకుండా , ఒత్తిడికి గురికాకుండా ఈ నెల 27వ తేదీ ఉదయం 7.30గంటలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో గేదె మృతి.



కేసముద్రం, మే 26(పల్లె వెలుగు విద్యుత్ ఘాతంతో గేదె మ ృతి చెందిన ఘటన సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కేతిరి శ్రీనివాస్ రెడ్డికి చెందిన గేదె ఉదయం మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు తెగిపడిన కరెంట్ తీగలకు తాకడంతో అక్కడికక్కడే మ ృతి చెందింది. ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోయిన విషయం విద్యుత్ సిబ్బందికి తెలియగానే విద్యుత్తు ప్రవాహాన్ని నిలిపివేసినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. గేదె విలువ సుమారు 60 వేల నుండి 70 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

# ఎస్వీవి హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.

కేసముద్రం, మే 26(పల్లె వెలుగు : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వీవి హైస్కూల్ లో 2000-2001 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు విద్యార్థులతో పాటు అప్పటి ఉపాధ్యాయులు అంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్వీవీ హైస్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరినీ ఒకచోట చూడడం ఆనందంగా ఉందని, విద్యార్థులంతా ఉన్నత స్థాయికి ఎదిగి గురువులను సత్కరించడం సంతోషకరమన్నారు. ప్రతి విద్యార్థి కూడా మంచి మార్గం వైపు పయనించాలని, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. ఈ వేడుకలో గొట్టం కిరణ్, పాల్వాయి నవీన్ రెడ్డి, రావుల శ్రీకాంత్, రవీందర్, నర్సింగం వెంకటేశ్వర్లు, గంగాపురం రవి, వెలిశాల హరిక, మారగాని హరిత, ఎలుక కవిత, నెలకుర్తి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నంబాల కేశవరావు ఏ బిఆర్ దాదా ఎన్ కౌంటర్ ఎలా జరిగిందంటే.. బిఆర్ దాదా మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన!

**దాదా ఎన్కౌంటర్కు కారణం భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సివై పిసి సభ్యులు ఉన్నారు**
**యూనిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా అదే సమయంలో ద్రోహిగా మారాడు**
**అందరూ చనిపోయిన తర్వాత బిఆర్ దాదాను సజీవంగా పట్టుకుని చంపారు**
**దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 26 మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ బీఆర్ దాదా ఎన్కౌంటర్ లో మ ృతి చెందిన ఘటనపై ఆ పార్టీ సోషల్ మీడియా వేదికగా సోమవారం కీలక ప్రకటనను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన ఛత్తీస్ గఢ్ లోని నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు మ ృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి ఆ పార్టీ దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరుతో ఈ ప్రకటన వెలువడింది. ఆయా ప్రకటనలో వికల్ప్ వెల్లడించిన కథనం సారాంశం .. "మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి బీఆర్ దాదా మాడ్ అడవుల్లో ఉన్నారని పోలీసు నిఘా అధికారులకు తెలుసు. గడచిన ఆరు నెలల్లో మాడ్ ప్రాంతంలోని వివిధ యూనిట్ల నుండి కొంతమంది బలహీనంగా మారి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. ఈ వ్యక్తుల ద్వారా పార్టీ రహస్య వార్తలు వారికి ఎప్పటికప్పుడు అందుతూనే ఉన్నాయి. బీఆర్ దాదాను లక్ష్యంగా చేసుకుని జనవరి, మార్చి నెలల్లో రెండు పెద్ద వార్ల ఆధారిత ప్రచారాలు జరిగాయి, కానీ అవి విజయవంతం కాలేదు. ఈ ఆపరేషన్ల తర్వాత, గత ఒకటిన్నర నెలలో ఆ యూనిట్లోని ఆరుగురు పోలీసులకు లొంగిపోయారు. దాదా భద్రతలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సి వై పి సి సభ్యులు కూడా వారిలో ఉన్నారు. మాడ్ ఉద్యమానికి నాయకత్వం వహించిన యూనిఫైడ్ కమాండ్ సభ్యుడు కూడా అదే సమయంలో ద్రోహిగా మారాడు. దీంతో వారి పని సులువైంది. ఈ వ్యక్తుల కారణంగానే పార్టీ ఇంత పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈనెల 17వ తేదీ నుండి నారాయణపూర్, కొండగావ్ డి ఆర్ జి సిబ్బందిని ఓర్చా వైపు మోహరించడం ప్రారంభించారు. 18వ తేదీన దంతెవాడ బీజాపూర్ అడవుల్లోకి బస్తర్ ఫైటర్స్ ద్వారా డి ఆర్ జి సైనికులు లోపలికి వెళ్లారు. 19వ తేదీ ఉదయం 9 గంటలకు వారు మావోయిస్టుల యూనిట్ దగ్గరకు చేరుకున్నారు. ఆపరేషన్ కు ఒక రోజు ముందు, 17వ తేదీన ఆ యూనిట్ లోని ఒక పి పి సి సభ్యుడు తన భార్యతో పారిపోయాడు. ఈ వ్యక్తులు సమాచారం పొందడానికి ఎక్కడికి వెళ్లారు? ఈ వ్యక్తులు పారిపోయిన తర్వాత శిబిరాన్ని అక్కడి నుండి తరలించారు. 19వ తేదీ ఉదయం, పోలీసు బలగాలు సమీపంలోని గ్రామానికి చేరుకున్నాయని సమాచారం అందిన తర్వాత, వారు అక్కడి నుండి బయలుదేరుతున్నారు. మార్గమధ్యంలో పోలీసు సిబ్బందితో మొదటి ఎన్కౌంటర్ ఉదయం 10 గంటలకు జరిగింది. ఆ తర్వాత రోజంతా 5 ఎన్కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్కౌంటర్లలో ఎవరికీ హాని జరగలేదు. చుట్టుముట్టబడిన ప్రాంతం నుండి బయటపడటానికి వారు 20వ తేదీన రోజంతా ప్రయత్నించారు కానీ విఫలమయ్యారు. రాత్రిపూట 20 వేల మంది పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. 21వ తేదీ ఉదయం ఫైనల్ ఆపరేషన్ నిర్వహించారు. ఒకవైపు అత్యాధునిక ఆయుధాలతో వేలాది మంది పోలీసులు ఉన్నారు, ఆపరేషన్ సమయంలో వారికి ఆహారం, నీరు హెలికాప్టర్ల ద్వారా సరఫరా చేయబడతాయి. మరోవైపు విప్లవకారులు కేవలం 35 మంది మాత్రమే ఉన్నారు. వీరికి 60 గంటలు తినడానికిగాని, త్రాగడానికిగానీ ఏమీ దొరకలేదు. వాళ్ళు ఆకలితో ఉన్నారు. ఈ రెండు వర్గాల మధ్య యుద్ధం ప్రారంభమవుతుంది. మావోయిస్టులు బీఆర్ దాదాను తమ మధ్య సురక్షితమైన స్థలంలో ఉంచడం ద్వారా ప్రతిఘటించారు. డి ఆర్ జి కి చెందిన కోట్లు రామ్ మొదటి రౌండ్ లోనే చనిపోయాడు. దీని తరువాత కొంత సమయం వరకు విక్రమ్ ముందుకు రావడానికి ధైర్యం చేయలేదు. అనంతరం మళ్లీ కాల్పులు ప్రారంభించారు. ప్రతిఘటనను చురుకుగా నడిపిస్తూ చనిపోయిన మొదటి వ్యక్తి కమాండర్ చందన్. అయినప్పటికీ అందరూ చివరి వరకు ధైర్యంగా ప్రతిఘటించారు, చాలా మంది సైనికులను గాయపరిచారు. ఒక బ ృందం ముందుకు సాగి చుట్టుముట్టిన ప్రాంతాన్ని ఛేదించగలిగింది కానీ మిగిలిన వారు భారీ షెల్లింగ్ కారణంగా ఆ మార్గం గుండా తప్పించుకోలేకపోయారు. ముట్టడిని ఛేదించి, ఆ జట్టు ప్రధాన జట్టు నుండి విడిపోయింది. నాయకత్వాన్ని కాపాడే బాధ్యతను అందరూ చాలా చక్కగా నిర్వర్తిస్తూ చివరి వరకు దాదాకు చిన్న గీత కూడా తగలనివ్వలేదు. అందరూ చనిపోయిన తర్వాత బిఆర్ దాదాను సజీవంగా పట్టుకుని చంపారు. మా సహచరులు 35 మంది ఉన్నారు. వారిలో 28 మంది చనిపోయారు. ఈ ఎన్కౌంటర్ నుండి 7 మంది సురక్షితంగా బయటపడ్డారు. నీలేష్ మ ృతదేహాన్ని పి ఎల్ జి ఎ కనుగొంది. పోలీసు దళం ఘమండి నుండి తిరిగి వస్తుండగా, కొన్ని సంవత్సరాల క్రితం అదే ప్రాంతంలో ఎల్ ఓ ఎస్ కమాండర్గా పనిచేసిన రమేష్ హేమ్లా అనే మరో జవాన్ ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఐఈడి పేలుడులో మరణించాడు ఎన్కౌంటర్ లో మరణించిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు (ఫైల్)

ఈ జోన్ అంతటా నక్సల్ వైపు నుండి ఏకపక్ష కాల్పుల విరమణ ప్రకటించబడింది. బీఆర్ దాదా సూచన మేరకు ప్రభుత్వ సాయుధ దళాల చర్యలను ఆపివేసి శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని స ృష్టించారు. నలభై రోజుల్లో అలాంటి ఒక్క చర్య కూడా తీసుకోలేదు. ఈ సమయంలో, ఒక కుట్ర కింద, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇంత పెద్ద దాడిని నిర్వహించాయి. దీని గురించి ఒక్క మీడియా వ్యక్తి కూడా ఎటువంటి ప్రశ్నను లేవనెత్తడం లేదు, ఇది అందోళన కలిగించే విషయం. ప్రధాన నాయకత్వ భద్రత విషయంలో పార్టీ ఏం చేసిందనే ప్రశ్నలు అందరి మనసులో తలెత్తడం సాధారణ విషయమే. నేను ఒక విషయానికి సమాధానం చెప్పాల్సి వస్తే.. అప్పుడు మేం విఫలమయ్యాము. జనవరి నెల వరకు ఈ యూనిట్ సంఖ్య 60 కంటే ఎక్కువగానే ఉంది. ప్రతికూల పరిస్థితుల్లో సులభంగా కదలడానికి వీలుగా సంఖ్యను తగ్గించారు. ఈలోగా ఆ కంపెనీలోని కొంతమంది సీనియర్ వ్యక్తులు బలహీనంగా మారి లొంగిపోయారు. సంఘటన జరిగినప్పుడు ఆ సంఖ్య 35. ఏప్రిల్, మే నెలల్లో పెద్ద ప్రచారాలు జరుగుతాయని మేము ఇప్పటికే ఎదురుచూస్తున్నాము. కానీ బసవరాజ్ సురక్షితమైన ప్రదేశానికి వెళ్లడానికి సిద్ధంగా లేడు. మేము అతని భద్రత గురించి అడిగినప్పుడు దాదా ఏమన్నారంటే.. 'మీరు నా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను ఈ బాధ్యతను గరిష్టంగా రెండు లేదా మూడు సంవత్సరాలు నిర్వహించగలను. యువ నాయకత్వం భద్రతపై మీరు శ్రద్ధ వహించాలి, బలిదానాలు ఉద్యమాన్ని బలహీనపరచవు, బలిదానాలు వ్యర్థం కాదు, చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదు, చరిత్రలో బలిదానాలు విప్లవాత్మక ఉద్యమానికి బలాన్ని ఇచ్చాయి. ఈ అమరవీరుల ప్రేరణతో, విప్లవ ఉద్యమం అలాంటి రెట్లు ఎక్కువ శక్తితో ఉద్భవిస్తుందని నేను ఇప్పటికీ నమ్ముతున్నాను. ఈ ఫాసిస్ట్ ప్రభుత్వం యొక్క దుష్ట ప్రణాళికలు నిజం కావు' అని అన్నారు. మా సహచరులు చాలా మంది అతనిని ఒప్పించడానికి ప్రయత్నించినప్పటికీ దాదా వినలేదు. ప్రతికూల పరిస్థితుల్లో కార్యకర్తలతో కలిసి ఉండి, దగ్గరి మార్గదర్శకత్వం అందించాలని ఆయన నిర్ణయించుకున్నారు. ప్రభుత్వం, విప్లవోద్యమ వ్యతిరేకులు ఈ విజయాన్ని జరుపుకుంటున్నారు, దీనిని ఒక పెద్ద విజయంగా అభివర్ణిస్తున్నారు. ఇది వారికి ఒక పెద్ద విజయమని మేము నమ్ముతున్నాము. ఇది భారత విప్లవోద్యమానికి భారీ నష్టం. మే 21 చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుంది. బలమైన శత్రువును ఎదుర్కొన్నప్పుడు విప్లవ ఉద్యమాలు అలాంటి నష్టాలను చవిచూసే అవకాశం ఉంది. కగార్ పేరుతో జరుగుతున్న ఈ ఊచకోత వెనుక ప్రభుత్వ నిజమైన ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని మేం దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ బీఆర్ దాదా పార్టీ శిరస్సు వంచి వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తోంది. ఈ ఎన్కౌంటర్ లో దాదాతోపాటు మరణించిన సీసీ స్టాఫ్ రాష్ట్ర కమిటీ స్థాయి నాయకుడు నాగేశ్వర్ రావు అలియాస్ మధు అలియాస్ జంగ్ నవీన్, సీసీ సిబ్బంది సంగీత, భూమిక, వివేక్, సీపీవైపీసీ కార్యదర్శి చందన్ అలియాస్ మహేశ్, సీపీవైపీసీ సభ్యుడు గుడ్డు, కమలు, రమే, ల్యాగో, ల్యాగో, ల్యాగో, ఎల్.గో. రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మ, రాజు, జమున, గీత, హంగి, సంకి, బద్రు, నీలేష్, సంజు%రా% ఈ సహచరులందరికీ మా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వినయపూర్వకంగా నివాళులర్పించినట్లు వికల్ప్ తన ప్రకటనలో పేర్కొన్నారు.





# జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆబా అభియాన్ క్యాంపులు.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 26: జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆబా అభియాన్ క్యాంపులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ధర్తీ ఆబా అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆబా అభియాన్ క్యాంపులను ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్యాంపులలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ఆయుష్మాన్ భారత్ కార్డ్ పీఎం జే ఏ వై, క్యాస్ట్ సర్టిఫికెట్, డొమిసియల్ సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్ కే సి సి, పి యం కిసాన్, జన్ ధన్ అకౌంట్, ఇన్సూరెన్స్ కవరేజ్ పి ఎం జె జె బి వై/ పీఎం ఎస్బిఐ, సోషల్ సెక్యూరిటీ ఓల్డ్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్, దివ్యాంగ్ పెన్షన్, ఎంప్లాయిమెంట్ అండ్ లివింగ్ హెల్త్ స్కీమ్ తదితర స్కీములకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ప్రతి గ్రామంలోని గిరిజన ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజీవ్ యువ వికాసము పథకములో స్వయం ఉపాధి లబ్ధిదారుల ఎంపిక



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు మే 26: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి ష్ఠాత్మకముగా చేపట్టిన రాజీవ్ యువ వికాసము పథకములో స్వయం ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని తేది: 27-05-2025 మరియు తేది: 28-05-2025 లలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ములుగు కార్యాలయములో మండల స్థాయి సెలెక్షన్ కమిటీ ఆధ్వర్యములో దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయడము జరుగుతుంది కావున తేది 27-05-2025 న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ములుగు బ్రాంచ్ మరియు కెనరా బ్యాంక్, దేవగిరిపట్నం బ్రాంచ్ సర్వీసు ఏరియా గ్రామాల దరఖాస్తు దారులు మరియు తేది: 28-05-2025 న యూనియన్ బ్యాంకు, జంగాలపల్లి బ్రాంచ్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇంచర్ల బ్రాంచ్, తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్, ములుగు బ్రాంచ్ సర్వీసు ఏరియా గ్రామాల దరఖాస్తు దారులు మరియు ములుగు గ్రామానికి చెందిన దరఖాస్తు దారులు మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ములుగు నందు ఉదయం. 9:30 నుండి సా. 5.00 నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరై లబ్ధిదారుల ఎంపికకు సహకరించవలసిందిగా కోరనైనది. లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం మధ్యవర్తులను/ దళారులను ఆశ్రయించవద్దని మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి,ఆర్. రామక ృష్ణ తెలియజేశారు

# కాళేశ్వరంలో ముగింపుననకు సరస్వతి పుష్కరాలు



**చివరి రోజైనా తగ్గని భక్తజనం**
**భక్తిశ్రద్ధలతో గోదావరి నది పులకరింపు.**

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 26 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వరం దైవ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దేవాలయం నందు మూడు పుణ్య నదులు కలిసి ప్రవహించే గోదావరి నది యందు సరస్వతి పుష్కరాలు నిర్వహించడం ప్రతి భక్తుడు భక్తిశ్రద్ధలతో నదిలో పుణ్యస్నానం ఆచరించి ధూప దీపాలు సమర్పించి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరా స్నానాలు చేసి గంగమ్మకు కొబ్బరికాయలు కొట్టి మా పిల్ల పాపలను చల్లగా చూడమ్మా తల్లి అని గంగమ్మకు నమస్కారం చేసి కాళేశ్వరం దేవాలయం శివుని దర్శించుకుని భక్తులు సొంత ఊళ్ళకు తిరిగి ప్రయాణం చేశారు సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగు తున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెల కొంది. పవిత్ర త్రివేణి సంగమం లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిం చారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వ రస్వా మిని దర్శించుకుంటున్నారు. ముగిం పు వేడుకను అట్టహాసంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు- చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణీ సంగమం వద్ద పుణ్యస్నానాలు కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు-చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పిత ృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరొక్క పరిహారం?ంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తులు రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు- చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తి భావన, మరోవైపు భక్తుల ఉ త్సాహంతో కాళేశ్వరం పుష్కర క్షేత్రంగా ప్రకాశించింది.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com